


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 25 ఏప్రిల్ 2025 13 పేజీలు


## భానుడి ప్రతాపానికి

# జనం విలవిల...!





- జిల్లాలో 44 డిగ్రీలకు చేరిన ఉష్ణోగ్రత
- జాగ్రత్తలు పాటించకుండా బయట తిరిగితే వడదెబ్బ తగలడం ఖాయం
- బిపి షుగర్ వ్యాధిగ్రస్థులు అప్రమత్తంగా ఉండాలంటున్న వైద్యులు

2లో

సూర్య జగిత్యాల ప్రతినిధి

బానుడి ప్రతాపానికి జనం విలవిల లాడుతున్నారు. జిల్లాలో రోజురోజుకు పగటి ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి. ఏప్రిల్ నెల చివరి వారం కావడంతో ఎండలు దంచి కొడుతున్నాయి. జిల్లాలో ప్రస్తుతం ఉష్ణోగ్రతలు 44 డిగ్రీలకు చేరినట్టు అధికారులు వెళ్ళడించారు. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

## కొనుగోలు చేసిన

# ధాన్యాన్ని వెంటనే తరలించాలి

- అపెరల్ పార్క్ షెడ్‌లలో ధాన్యం నిల్వ చేయాలి
- ధాన్యం తరలించే వాహనాలకు కొరత లేదు
- రైతులు ఆందోళన చెందవద్దు- కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ
- అపెరల్ పార్క్‌లో షెడ్లు, కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

సూర్య రాజన్న సిరిసిల్ల.

రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే తరలించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ఆదేశించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని అపెరల్ పార్క్‌లో షెడ్లను కలెక్టర్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా షెడ్లలో ధాన్యం నిల్వ చేసేందుకు కావాల్సిన ఏర్పాట్లను చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. కొనుగోలు (మిగతా 2లో)





## భూ సమస్యల పరిష్కారానికే

# భూ భారతి చట్టం

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

సూర్య - మానకొండూర్

2లో



## అద్దంపై సూసైడ్ నోట్ రాసి


# ఉరి వేసుకుని వివాహిత ఆత్మహత్య

సూర్య జగిత్యాల ప్రతినిధి

- మృతురాలు బెంగుళూరులో సాఫ్ట్ వేర్ ఉద్యోగిని
- వరకట్నం వేధింపులే కారణం అంటున్న మృతురాలి కుటుంబీకులు

2లో





# బానుడి ప్రతాపానికి జనం విలవిల....!

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

తగు జాగ్రత్తలు పాటించకుండా ఎండలో బయట తిరిగితే వడ దెబ్బ తగిలే ప్రమాదం ఉంటుందని హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా పిల్లలు, వృద్దులు, బిపి, షుగర్ వ్యాధిగ్రస్థులు ఎక్కువగా వడదెబ్బ బారిన పడే ప్రమాదం ఉన్నందున వారు ఇంటి నుండి బయటకు అత్యవసర పరిస్థితుల్లోనే వెళ్లాలని వైద్య నిపుణులు అంటున్నారు. వడదెబ్బ తగిలిన రోగులకు వెంటనే చికిత్స అందకపోతే ప్రాణాలు కోల్పోయే ప్రమాదం కూడా ఉంటుందని పేర్కొంటున్నారు.

**వడదెబ్బ తగలడానికి గల కారణాలు**

ఎక్కువగా ఎండలో ఉంటూ పనులు చేసేవారు వడదెబ్బ బారిన పడుతుంటారు. ఇండ్లలో ఉన్నప్పటికీ తగిన మోతాదులో నీరు తీసుకోని వారు కూడా ఎండ తీవ్రతకు తట్టుకోలేక అస్వస్థతకు గురవుతుంటారు. బంధువుల ఇండ్లలో శుభకార్యాలకు వివిధ పనుల్లో తిరిగేవారు ఎక్కువగా వడదెబ్బ బారిన పడుతుంటారు. ఇంకా ఉపాధి హామీ పనులను వెళ్లే కూలీలు, కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు, సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, ఇటుక బట్టీలలో పని చేసే వలస కూలీలు, రోడ్లపై వ్యాపారాలు చేసుకునే చిరు వ్యాపారులు తప్పనిసరిగా ఎండలోనే పని చేయవలసి ఉంటుంది. వీరు తగిన మోతాదులో నీరు తీసుకోకపోతే ప్రాణాలకే ప్రమాదం అని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**వడదెబ్బ లక్షణాలు**

వడదెబ్బ తగిలిన వారిలో ముఖ్యంగా తలనొప్పి,



కాళ్లు చేతులు లాగడం, చెమట ఎక్కువగా పట్టడం, కళ్ళు తిరగడం, వాంతులు, విరేచనాలు, అపస్మారక స్థితికి చేరుకోవడం, శరీర ఉష్ణోగ్రత పెరిగిపోవడం, మూత్రం రంగు మారడం, లేదా రాకపోవడం వంటివి ప్రధాన లక్షణాలు. ఇలాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే బాధితులను వైద్యుల వద్దకు తీసుకువెళ్లాలి, వారి సూచన మేరకు వైద్యుల పర్యవేక్షణలో చికిత్స అందించాలి.

**వడదెబ్బ తగలకుండా ఉండాలంటే తగు జాగ్రత్తలు పాటించాలి**

ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో వీలైనంతవరకు ఇండ్ల నుండి బయటకు అత్యవసర పరిస్థితులు ఉంటేనే వెళ్లాలి. తెల్లవారుజామున లేదా సాయంత్రం 6 తర్వాత బయటకు వెళ్లి పనులు చేసుకునే విధంగా షెడ్యూల్ రూపొందించుకోవాలి. నీరు తగినంత తీసుకోవాలి. ప్రభుత్వం సప్లయ్ చేసే ఓఆర్ఎస్ ప్యాకెట్లు వెంట పెట్టుకోవాలి. ఎక్కువగా పళ్ళ రసాలు, జ్యూసులు తీసుకోవాలి. ఎండలో బయటకి వెళ్లాల్సిన పరిస్థితి ఉంటే తలకు ఎండ నేరుగా తగలకుండా టోపీ లేదా రుమాలు వంటివి ధరించాలి. కాటన్ దుస్తులను ఎక్కువగా వినియోగించాలి. మధ్య మధ్యలో తరచుగా కాళు , చేతులు, మొఖం కడుక్కొని కొద్దిసేపు సేద తీరిన తర్వాతనే నీరు తాగాలి. వ్యాయామం తెల్లవారి ఎండ తెరువక ముందే ముగించాలి.

**ప్రజలు ఆప్రమత్తంగా ఉంటేనే వడదెబ్బ నుండి రక్షణ**

**- డా. వాసాల శ్రీధర్, ఎండి, జగిత్యాల**



ఎండకాలంలో చిన్నపిల్లలు వృద్ధులు జాగ్రత్తగా ఉండాలి. వీలైనంతవరకు ఇంటి వద్దనే ఉండడానికి ప్రయత్నించాలి. పిల్లలు ఎండలో ఆటలు ఆడుతుంటారు వారిని తల్లిదండ్రులు గమనిస్తుండాలి. బిపి షుగర్ వ్యాధిగ్రస్తులు వాడే మందులతో శరీరంలో నీటి శాతం తగ్గిపోతూ ఉంటుంది కావున తగినంత నీరు తీసుకుంటూ ఉండాలి. ఎండాకాలంలో తగు జాగ్రత్తలు పాటిస్తేనే వడదెబ్బ బారిన పడకుండా ఉంటామని గమనించాలి. వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే స్వంత చికిత్స చేసుకోకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలికొనుగోలు కేంద్రాల్లో రైతుల సౌకర్యార్థం కనీస వసతులు కల్పించాలని ఆదేశించారు.

# భూ సమస్యల పరిష్కారానికే భూ భారతి చట్టం

**సూర్య - మానకొండూర్ :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రజల దీర్ఘకాలిక భూ సమస్యలను పరిష్కరించేందుకే విప్లవాత్మకమై న భూ భారతి చట్టం రూపొందించిందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.గురువారం మానకొండూర్ మండల కేంద్రం కేవీఎస్ఆర్ ఫంక్షన్ హాల్ లో భూ భారతి కొత్త ఆర్.ఓ.ఆర్ చట్టం పై అవగాహన సదస్సులో కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.భూ భారతి చట్టం ద్వారా భూ సంబంధిత సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. గతంలో సరియ్యైనా




రిజిస్ట్రేషన్ లేకుండా జరిగిన సాదా బైనామాలను క్రమబద్ధీకరించుకోవచ్చని, అంతే కాకుండా వారసత్వ భూముల విషయంలో నెల కొన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు.రికార్డు ల్లో తప్పుల సవరణ, వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ ఎలా పొందాలనే అం శాలపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్, రెవిన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్, తహాశీల్దార్ రాజేశ్వరి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి వరలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ మ్రి ఓదెలు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నందగిరి రవీంద్ర చారి,నాయకులు, రైతులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ సాదా బైనామాలకు భూ భారతితో పరిష్కారం..

**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా - గంభీరావుపేట రైతు వేదిక వద్ద నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన సదస్సులో పాల్గొన్న కలెక్టర్..**

**సూర్య గంభీరావుపేట**

పెండింగ్ సాదా బైనామా దరఖాస్తులు నూతన ఆర్వోఆర్ చట్టం భూ భారతితో పరిష్కారం అవుతాయని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. గంభీరావుపేట మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద గురువారం నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన సదస్సు కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా భూ భారతి చట్టంలోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు వివరించారు.. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. పిఓటి, ఎల్.టి.ఆర్, సీలింగ్ చట్టాల ఉల్లంఘనలు లేని దరఖాస్తులను క్రమబద్ధీకరణ చేసే నాటి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు, 100 రూపాయల అపరాధ రుసుం వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని, హక్కుల రికార్డులు వివరాలను నమోదు చేసి పాసు బుక్ జారీ చేస్తారని వెల్లడించారు.రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని స్పష్టం చేశారు. భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్ల పై భూ భారతి చట్టం ప్రకారం ఆప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం పై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయం పై భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని, గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని గుర్తు చేశారు.అప్పీల్ వ్యవస్థ అందించిన తీర్పు తర్వాత కూడా సంతృప్తి చెందకపోతే సివిల్ కోర్టు వెళ్ళవచ్చని, దరఖాస్తుదారులకు అవసరమైన




ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డుల తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీవో రాధాబాయి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కొమిరిశెట్టి విజయ, తహసీల్దార్ మారుతి రెడ్డి , వ్యవసాయ విస్తరణ అధికారి సలావుద్దీన్ ఎస్సై ప్రేమానందం తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే తరలించాలి

(మొదటి పేజి తరువాయి)

కేంద్రాల నుంచి వచ్చే ధాన్యాన్ని ఎప్పటికప్పుడు అన్ లోడింగ్ చేయాలని సూచించారు. హమాలీలకు త్రాగునీరు, తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశాలు జారీ చేశారు. అపెరల్ పార్క్ లో ఆరు షెడ్లు,12 కంపార్ట్మెంట్లు సిద్ధంగా ఉంచామని పౌర సరఫరాల శాఖ డీఎం రజిత తెలిపారు.

**- కొనుగోలు కేంద్రాల తనిఖీ**

గంభీరావుపేట మండలం ముస్తాఫా నగర్, దేశాయిపేట గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తనిఖీ చేశారు. ప్రతీ కొనుగోలు కేంద్రానికి ధాన్యం తరలింపు నిమిత్తం రెండు వాహనాలు కేటాయించామని తెలిపారు. జిల్లాలో ధాన్యం తరలించడానికి వాహనాల కొరత లేదని, రైతులు ఆందోళన చెందవద్దని స్పష్టం చేశారు.రైతులు ఆరబెట్టిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తూకం వేయాలని నిర్వాహకులకు సూచించారు.ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఉదయం, సాయంత్రం వేళల్లో హమాలీలు పని చేయాలని పేర్కొన్నారు.

## అద్దంపై సూసైడ్ నోట్ రాసి ఉరి వేసుకుని వివాహిత ఆత్మహత్య

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో ప్రసన్న లక్ష్మి (27) అనే వివాహిత గురువారం తెల్లవారుజామున ఇంట్లో ఉన్న అద్దంపై నా కుమారుడిని మా అత్తమామలకు అప్పగించద్దని మీరే చూసుకోవాలని తన తల్లిదండ్రులకు సూసైడ్ నోటు రాసి ఇంట్లో ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఆత్మ హత్య కు పాల్పడింది. మృతురాలికి రెండు సంవత్సరాల క్రితం వెల్గటూరు మండలం రామ్నూరు కు చెందిన తిరుపతితో వివాహం జరిగింది. భార్య భర్తలు ఇద్దరు బెంగుళూరులో సాఫ్ట్ వేర్ ఉద్యోగులు కాగా వీరికి రెండు సంవత్సరాల కుమారుడు ఉన్నాడు. అయితే కొద్దిరోజులుగా వరకట్నం కోసం అత్తింటి వారు వేదింపులకు పాల్పడుతుండటంతో మనస్థాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడ్డట్టు మృతురాలి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**

**సూర్య - పెద్దపల్లి రూరల్**



కొనుగోలు కేంద్రాల్లోని మద్దతు ధర లభిస్తుందని, అంతేకాక ఎలాంటి కటింగులు లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తామని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. మండలంలోని రాఘవపూర్ , రంగాపూర్, సబ్బితం ,అందుగులపల్లి గ్రామాల్లో సింగిల్ విండో మరియు ఐకెపి వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ.. ప్రస్తుత పంట కాలానికి సాగునీటి సమస్య లేకుండా చూస్తామని చెప్పారు. రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ ఈసారి కూడా సన్న వడ్లకు రూ. 500ల చొప్పున బోనస్ అందించడం జరుగుతుందని చెప్పారు. రైతులు కచ్చితంగా ప్రభుత్వ నిబంధనలను పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సింగిల్ విండో చైర్మన్ చింతపండు సంపత్, ఆడెపు వెంకటేష్ , తోట శ్రీనివాస్ కందుల అశోక్, కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు, రైతులు, హమాలీలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జిలతో న్యాయవాదుల నిరసన

**సూర్య ధర్మారం**




కాశ్మీర్ రాష్ట్రంలోని పల్గాం గ్రామంలో టెర్రరిస్టులు టూరిస్ట్ ల పై చేసిన దమనకాండ కు నిరసనగా గురువారం నాడు నంది మేడారం అడ్వకేట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారు .అలాగే ఇట్టి ధమనకాండలో చనిపోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ రెండు నిముషాలు మౌనం పాటించారు ఈ కార్యక్రమంలో అడ్వకేట్స్ అసోషియేషన్ అధ్యక్షుడు గడ్డం లింగారెడ్డి మాజీ అధ్యక్షులు నారా అశోక్ రెడ్డి జనరల్ సెక్రెటరీ ఈదుల ప్రదీప్ రెడ్డి కోశాధికారి అకారి రాజేశం క్రీడలు సాంస్కృతిక కార్యదర్శి భీమారపు సంపత్ లు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**సూర్య, వేములవాడ**

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలనీ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. గురువారం ఇటీవల వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాలలో వేములవాడలోని మైనార్టీ గురుకుల పాఠశాల కళాశాలకు చెందిన విద్యార్థులు హేమంత్ వోకేషనల్ ఏంఎల్టీ మొదటి సంవత్సరంలో 496 మార్కులతో రాష్ట్ర మొదటి ర్యాంకు ఆదిల్ షరీఫ్ ఎల్ఎండిటిలో 500కు గాను 483తో రాష్ట్ర రెండవ ర్యాంకు, ద్వితీయ సంవత్సరంలో 900 మార్కులకు పైగా సాధించిన 16 మంది విద్యార్థులను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శాలువాతో సత్కరించి అభినందించారు.



వారు మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో మొదటి,రెండవ ర్యాంకులు సాధించడం అభినందనీయమన్నారు. ప్రజా ప్రభుత్వంలో విద్యకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం, ఐటిఐలు, స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ వంటి విద్యార్థులకు ఉపయోగపడే కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. గత పది సంవత్సరాలలో ఎన్నడూ లేని విధంగా గురుకులాల్లో డైట్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలను పెంచడం జరిగిందని పేర్కొన్నారు. విద్యార్థులు రానున్న రోజుల్లో తమపై చదువుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి తల్లిదండ్రులకు నమ్మకాన్ని వమ్ము చేయకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ, లెక్చరర్స్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు ఉన్నారు.

# వడగండ్ల వానకు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**- రైతులకు ప్రభుత్వం వెంటనే పరిహారం అందించాలి**

**- బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు**

**సూర్య, కోనరావుపేట**

కోనరావుపేట మండలంలోని ఎగ్లాస్ పూర్‌లో ఇటీవల కురిసిన వడగండ్ల వానకు తీవ్రంగా నష్టపోయిన పంటలకు వెంటనే పరిహారం అందించాలని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు డిమాండ్ చేశారు. గురువారం ఎగ్లాస్ పూర్‌లో వడగండ్ల వానకు నష్టపోయిన పంట పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రైతులు వేములవాడ రాములు, పసుల జాను, మంగళి కొండయ్య లను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వడగండ్ల వాన అన్నదాతలకు తీవ్ర



నష్టం చేసిందని,రైతుల అరుగాలం కష్టం నేల పాలయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అయన వెంట సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి,మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, సింగిల్ విండో చైర్మెన్లు బండ నర్సయ్య, రామ్మోహన్ రావు,ప్యాక్స్ డైరెక్టర్ సత్యనారాయణ రావు, మాజీ సర్పంచులు కేందే గంగాధర్, వంశీ కృష్ణ, గోపు పరశురాములు, నాయకులు మల్లేశం,సిద్ధంశెట్టి శ్రీనివాస్, నర్సయ్య, దేవయ్య, రవి, శివతేజరావు ఉన్నారు.



# ధాన్యం కొనుగోలు విషయంలో కాలయాపన

**- రోడ్డెక్కిన అన్నదాతలు**

**సూర్య చందుర్తి**

చందుర్తి మండల కేంద్రంతో పాటు మండలంలోని ప్రతి గ్రామములో ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్‌తో పాటు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు నాయకులు కొబ్బరి కాయలు కొట్టి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినప్పటికీ కొనుగోలు కేంద్రాల నిర్వహకులు కాలయాపన చేస్తూ ధాన్యాన్ని కొనుగోలు చేయక పోవడంతో ఆందోళన చెంది రైతులు రోడ్డు ఎక్కారు. చందుర్తి మండల కేంద్రంలో కోరుట్ల, వేములవాడ ప్రధాన రహదారిపై మండల కేంద్రానికి చెందిన రైతులు రోడ్డెక్కి నిరసన కార్యక్రమం చేపట్టారు. రైతులకు వివిధ పార్టీల నాయకులు మద్దతు తెలిపారు, మండల కేంద్రంలో రైతులు వరి ధాన్యాన్ని రోడ్లపై నెల రోజుల నుండి ఆరబోస్తున్నారని ప్రతి రైతు ధాన్యము మ్యాచర్ వచ్చి సిద్ధంగా ఉన్నదని, కానీ కొనుగోలు కేంద్ర నిర్వాహకులు కాలయాపన చేస్తున్నారని అన్నారు. దీనికంతటికి కారణము మిల్లుల యజమాన్య ముసుగులో దళారీ వ్యవస్థ ఉండడమేనని



ఇప్పటికైనా ప్రభుత్వము వెంటనే చర్యలు తీసుకొని రైతుల నుండి ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతుల కష్టలు తొలగించాలని అకాల వర్షాలకు ధాన్యం తడిసి మొలకెత్తి అవకాశం ఉన్నదని రైతులు ఆందోళన చెందుతున్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని జిల్లా అధికారులు మిల్లుల అలర్ట్‌పై చర్యలు తీసుకోవాలని అన్నారు. రోడ్డుపై బయటాయించి రైతులు నిరసన తెలపడంతో వాహనదారులకు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉన్నదని విషయం తెలుసుకున్న స్థానిక ఎస్ఐ అంజయ్య తన సిబ్బందితో అక్కడికి చేరుకొని రైతులతో మాట్లాడి రైతుల ఆందోళన నిరసన కార్యక్రమాన్ని విరమింప చేశారు. అనంతరం రైతు సంఘాలు నాయకులు తహసిల్దార్ కార్యాలయనికి వెళ్లి తాసిల్దార్ శ్రీనివాస్‌కు వినతి పత్రాన్ని అందజేస్తూ ప్రభుత్వంను ఈ సందర్బంగా డిమాండ్ చేశారు. లికొనుగోలు కేంద్రాల విషయంపై ఐకెపి ఏపీఎం రజిత ను వివరణలి కోరగా చందుర్తి మండల కేంద్రానికి సంబంధించిన ధాన్యం కొనుగోలులో ఎలాంటి జాప్యం లేదని చందుర్తికి చెందిన వరి ధాన్యం 3,550 క్వింటాళ్లు కొనుగోలు చేశామని, 2835 క్వింటాళ్లు వరి ధాన్యం ట్రాన్స్పోర్ట్ చేశామని, అలాగే 715 క్వింటాళ్ల ధాన్యం సంచులు బ్యాలెన్స్ ఉన్నాయని తెలిపారు. గన్ని సంచుల కొరత వల్ల ధాన్యం కొనుగోలులో జాప్యం ఉన్నదని గన్ని సంచులు ఈరోజు వస్తున్నాయని మళ్లీ కొనుగోలు మొదలు పెడతామని తెలిపారు.



## కోతుల దాడిలో రైతుకు గాయాలు

**సూర్య, కోనరావుపేట**

కోనరావుపేట మండలం కనగర్తి గ్రామానికి చెందిన రైతుపై కోతులు దాడి చేశాయి. గ్రామానికి చెందిన పుట్ట రాజారాంరెడ్డి అనే రైతు కూరగాయలు సాగు చేస్తున్నాడు. గురువారం ఒక్క సారిగా వందలాది కోతులు పంటపై దాడి చేసాయి. వీటిని వెళ్లగొట్టేందుకు ప్రయత్నిం చగా మూడు కోతులు రైతుపై దాడికి పాల్పడ్డాయి. కోతుల దాడిలో గాయపడిన రైతు కోనరావుపేటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి చికిత్స చేయించుకున్నారు.

## పాఠశాల వార్షికోత్సవం

**- సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించిన విద్యార్థులు**

**సూర్యముస్తాబాద్**




పుస్తకాలతో క్షణం తీరిక లేకుండా ఉన్న విద్యార్థులు ఉల్లాసంగా గడిపారు. పుస్తకాల సంచులు మోస్తూ బండెడు కష్టాన్ని భరించిన వారు ఉపశమనం పొందారు. హెూంవర్క్, ప్రాజెక్టు పనులతో అలసిన వారు సేద తీరారు. పాఠశాల వార్షికోత్సవంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. తమలో దాగి ఉన్న ప్రతిభను చూపి ఔరా అనిపించారు. ముస్తాబాద్ మండల పరిధిలో ఉన్న మహర్షి ఇంగ్లీష్ మీడియం ప్రైవేట్ పాఠశాలలో 32వ వార్షికోత్సవం ఆ పాఠశాల కరస్పండెంట్ జలజ రామ్ మనోహర్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. క్రమశిక్షణతో విద్యను అభ్యసించి మంచి విజయాలు సాధించాలని, విద్యార్థులు బాగా చదువుకొని జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలని సూచించారు. సినిమా పాటలకు విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జలజ రామ్ మనోహర్ రావు,పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముస్తఫానగర్‌లో ధాన్యం తరలించాలని రైతుల ఆందోళన

**- కామారెడ్డి-సిద్దిపేట ప్రధాన రహదారిపై వడ్ల బస్తాలతో రైతుల బైటయింపు**

**సూర్య, గంభీరావుపేట**



తూకం వేసిన ధాన్యాన్ని తరలించాలని రైతులు రోడ్డెక్కారు. గంభీరావుపేట మండలం ముస్తఫా నగర్ గ్రామంలోని కొనుగోలు కేంద్రంలో తూకం వేసిన ధాన్యం తరలించడం లేదని దాదాపు 1500 వందల బస్తాలు కొనుగోలు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలోని ఉందని రైతులు వాపోయారు. తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే తరలించాలని డిమాండ్ చేశారు. కామారెడ్డి-సిద్దిపేట ప్రధాన రహదారిపై దాన్యం బస్తాలు వేసి బైటయించారు. రహదారిపై రైతులు ఆందోళన చేయడంతో ఎస్సై ప్రేమానందం సిబ్బందితో చేరుకుని రైతులను సముదాయించారు. తహసిల్దార్ వెంటనే రావాలంటూ నినాదాలు చేశారు. వెంటనే ఎస్ఐ ప్రేమానందం తహసిల్దార్ మారుతి రెడ్డితో ఫోన్లో మాట్లాడారు. వెంటనే ధాన్యం తరలింపుకు వాహనాలు పంపిస్తామని తహసిల్దార్ హామీ ఇవ్వడంతో రైతులు ధర్నాను విరమించారు.

## ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన విద్యార్థులకు సత్కారం

**సూర్యవేములవాడ**



ఇంటర్ పరీక్ష ఫలితాల్లో శాత్రాజుపల్లికి చెందిన గుడిసె పవన్, గుడిసె జశ్వంత్, గుడిసె రిషాంత్ అత్యధిక ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను గురువారం కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ ఏనుగు తిరుపతి రెడ్డి, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు గుడిసె సదానందం గారి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేసి, అభినందించారు. ఈ కార్యక్రమంలో నల్ల సతీష్ రెడ్డి, గుడిసె అనిల్ కుమార్, మెట్ట దేవానంద్, వికుర్తి సాయి, వనపర్తి మహేందర్, వనపర్తి జగన్, ఏజెంట్ శంకర్, రెండుమిద్దెల సురేష్, కవ్వంపల్లి దేవయ్య,గుడిసె లక్ష్మిరాజాం,గుడిసె ప్రవీణ్,మహేందర్ పాల్గొన్నారు.

## ఇల్లంతకుంట ఎన్ హెచ్ ఆర్ సి కమిటీ ఏకగ్రీవంగా ఎంపిక

**సూర్య, ఇల్లంతకుంట**

ఇల్లంతకుంట మండల ఎన్ హెచ్ ఆర్ సి కమిటీని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎన్ హెచ్ ఆర్ సి చైర్మన్ మిట్టపల్లి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మండల ఎన్ హెచ్ ఆర్ సి చైర్మన్ కాసు పాక శ్రీనివాస్ అధ్యక్షతన సమావేశంలో ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. మండల వైస్ చైర్మన్‌గా గంగం అనిల్,ప్రధాన కార్యదర్శిగా పినకాసి మనోహర్,సహాయ కార్యదర్శులుగా కాసుపాక బాబు, నా రెడ్డి రాజశేఖర్ లను ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు గురువారం ప్రకటనలో తెలిపారు. సమావేశంలో పాల్గొన్న సభ్యులు సంస్థ విధివిధానాలకు లోబడి పని చేస్తామని, సమాజంలోని ప్రజలకు పౌరులకు సంబంధించిన పౌర హక్కులకు భంగం కలిగినప్పుడు ఎప్పటికప్పుడు స్పందిస్తామని తెలిపారు.

# మామిడి మార్కెట్ లో అధికారుల పర్యవేక్షణ కొరవడింది

## - మాజీ మంత్రి జీవన్ రెడ్డి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల మామిడి మార్కెట్ లో అధికారుల పర్యవేక్షణ కొరవడిందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మామిడి రైతులు దిగుబడి తగ్గడంతో పాటు ట్రేడర్లు ట్రేడింగ్ నిబంధనలు పాటించకపోవడంతో రైతులు తీవ్రం గా ఇబ్బందులు పడుతున్నారు అన్నారు. మామిడిలో నాణ్యత లోపిస్తుంది అని 5 శాతం సూట్ తీస్తున్నారు. సూట్ తీసిన తర్వాత నాణ్యత నెపం తో మళ్ళీ గ్రేడింగ్ చేయడంతో రైతులు నష్టపోతున్నారు అని వివరించారు. వేలం పద్ధతి తో మార్కెటింగ్ శాఖ పర్యవేక్షణలో వేలం వేయకపోవడంతో వేలం నామ మాత్రమే అయింది.మార్కెట్ అధికారుల పర్యవేక్షణ కొరవడిందన్నారు. అధికారికంగా కమిషన్ 4



శాతం అని పేర్కొంటూ, 10 శాతం దాకా విధిస్తున్నారు. మార్కెటింగ్ శాఖ లోపంతో రైతులు దోపిడికి గురి అవుతున్నారు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం ట్రేడర్లు వేలంలో పాల్గొంటే అది వేలమే కాదు. మార్కెటింగ్ శాఖ అధికారి పర్యవేక్షణలో జరిగితేనే వేలం మామిడి మార్కెట్లో జరిగే అవకతవకలకు మార్కెటింగ్ అధికారులదే బాధ్యత అన్నారు. మామిడి మార్కెట్ లోని కులీలకు వసతులు కల్పించడంలో కార్మిక శాఖ కూడా చొరవ తీసుకోవాలి.వ్యవసాయ మార్కెట్ లో వెవింగ్ బ్రిడ్జి ఉన్నప్పటికీ మామిడి రైతులు బయటకు వెల్లాల్సి రావడం తో రైతుల పై భారం పడుతోంది అన్నారు.వేలంలో ట్రేడర్లు అందరూ పాల్గొనాలి వేలం ద్వారా మాత్రమే మామిడి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. మార్కెటింగ్ పర్యవేక్షణలో కొనసాగాల్సిన ట్రేడింగ్ ట్రేడర్ ఆద్వర్యంలో జరుగుతోంది. మార్కెటింగ్ శాఖ ఆదాయం నష్టపోవడంతో పాటు, రైతులు పదింతలు నష్టపోతున్నారు అన్నారు.జిల్లా అధికారులు తరచూ మామిడి మార్కెట్ ను సందర్శించాలి. మార్కెటింగ్ శాఖలో నిబంధనలు పాటించేలా రెవెన్యూ అధికారినీ నియమించాలనీ, బాధ్యుల పై చర్యలు చేపట్టాలని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా, స్వయంగా పరిశీలించి, చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని జీవన్ రెడ్డి తెలిపారు.

# తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర కీలకం

## జగిత్యాల జిల్లా బీఆర్ఏస్ పార్టీ అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు

**సూర్య మెట్పల్లి:-**

తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో సకలజనులతో పాటు జర్నలిస్టులు చేసిన కృషి తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎప్పటికీ మర్చిపోరని, రాష్ట్ర ఏర్పాటులో జర్నలిస్టుల పాత్ర కీలకమని జగిత్యాల జిల్లా బీఆర్ఏస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు.గురువారం పట్టణంలోని ఆర్.బి ఫంక్షన్ హాల్ లో బీఆర్ఏస్ పార్టీ 25 వ ఆవిర్భావ దినోత్సవ రజతోత్సవ సభ సన్నాహాల సందర్భంగా పత్రిక, మీడియా సభ్యులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ 25 సంవత్సరాలుగా మీడియా ప్రతినిధులు స్థానిక రిపోర్టర్లు తమతో వెన్నుదన్నుగా ఉండి ప్రజా సమస్యలపై ప్రతినిత్యం పోరాడి ప్రజలకు ప్రభుత్వాలకు వారధిగా నిలవడంలో తమదైన పాత్ర పోషించి నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని సేవలు అందించారని ఎప్పటికీ వారి సేవలను మరువలేమని ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గుర్తు చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమం కోసం మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తో పాటు సకలజనుల సమ్మెలో రాష్ట్ర ఏర్పాటు లక్ష్యంగా ఎలక్ట్రానిక్,ప్రింట్ మీడియాలో పనిచేసే జర్నలి స్టులు తెలంగాణ రాష్ట్రంలో జరిగే ఉద్యమాన్ని ప్రతినిత్యం ప్రజలకు కళ్లకు కట్టినట్టుగా చూపి ంచి తమదైన భూమికను పోషించారని వ్యాఖ్యా నించారు.కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యం గా మీడియా ప్రతినిధులు ఎప్పటికప్పుడు ప్రజలకు ఉపయో గపడే వార్తలను సేకరిస్తే నియోజకవర్గ అభివృ ద్ధికి మరింత సహకారం అందించిన వారు అవుతారని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ అన్నారు. అనంతరం వరంగల్ లో 27న జరగబోయే పార్టీ ఆవిర్భావ సభను ఆశీ ర్వదించాలని ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి, ఇబ్రహింప ట్నం, మల్లాపూర్, మెట్పల్లి పట్టణ,మెట్పల్లి మండల ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా సభ్యులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇల్లు మంజూరు

**సూర్య- కోరుట్ల రూరల్**

గ్రామ పంచాయతీ సర్వరాజ్ పూర్ పైలట్ విలేజ్ లో భాగంగా ఇరువై ఒక ఇందిరమ్మలబ్ధిదారులకు ఇంది రమ్మ ఇళ్లు మంజూరు కావడం జరిగింది అందులో పనెండు ఇండ్లు కొలతలు పూర్తి చేశారు, మొదటి దశ లో ఒకటి బేస్మెంట్ లెవెల్ పూర్తి అయిన పెంట లక్ష్మీ కి ఒక లక్ష రూపాయలు అకౌంట్ లో బ్యాంకు ఖాతాలో జమఅయ్యాయని మండల పరిషత్ అభివృద్ధి అధికారి వి. రామకృష్ణ తెలిపారు, ఆయన తో పాటు పంచాయతీ కార్యదర్శి మాధవి, పాల్గొన్నారు మార్క్ ఔట్ ఇచ్చిన మిగతా వారిని కూడా త్వరగా పనులు పూర్తి చేయాలని సూచించారు.







### ఎరువు తయారీ కేంద్రాన్ని, ఎనిమల్ కేర్ సెంటర్‌ను

# పరిశీలించిన మున్సిపల్ కమీషనర్

## - మారుతిప్రసాద్

**సూర్య కోరుట్ల టౌన్.**

కోరుట్ల పట్టణంలోని జి.ఎస్ గార్డెన్ దగ్గర గల ఎరువు తయారి కేంద్రాన్ని (కాంపోస్ట్ షెడ్)మరియు ఎనిమల్ కేర్ సెంటర్ నీ మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ సందర్శించారు.ఎరువు తయారీ కేంద్రంలో ఇంటి నుంచి వచ్చే పొడి చెత్తను మరియు మార్కెట్ నుంచి వచ్చే కూరగాయల ద్వారా తడి చెత్తను వేరుగా చేసి ఎరువుగా తయారు చేయడం జరుగుతుందనీ రైతులు కేజీకి 10/-చెల్లించి ఎరువు తీసుకెళ్లవచ్చునని అన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ మారుతిప్రసాద్ మాట్లాడు తూ మీ ఇంటి నుండి తయారయ్యే వ్యర్థాలు తడి చెత్త, పొడి చెత్తగా వేరు చేసి, తడి చెత్తను ఆకుపచ్చ డబ్బాలో, పొడి చెత్తను నీలిరంగు డబ్బాలో వేసి మున్సిపల్ వాహనాలకు ఇవ్వాలని తడి చెత్తను కంపోస్ట్ సెంటర్ కు తరలి ంచి ఎరువుగా తయారు చేసి, పొడి చెత్తను డి.ఆర్.సి.సి సెంటర్ కు తరలి స్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్, ఇన్విరాన్మె ంటల్ ఇంజనీర్ మహేష్ మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# కోనుగోలు కేంద్రాలను సందర్శించిన డి ఆర్ డి వో

**సూర్య - కథలాపూర్**

మండలంలోని తక్కల్లపల్లి, బొమ్మె న, దూలురు, తాండ్రియాల గ్రామాలలోని ఐ కె పి ఆధ్వర్యం లోని వరి కోనుగోలు కేంద్రాలను గురువారం డి ఆర్ డి వో రఘువరన్ సందర్శించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోనుగోలు వేగవంతం చేయాలని, పుస్తక నిర్వహణ, ట్యాబ్ డాట ఎంట్రీ లను ఎప్పటికపుడు నిర్వహించాలని ఐకెపి సిబ్బందికి సూచించారు. కోనుగోలు ధాన్యం ను కేటాయించిన రైస్ మిల్లుకు తరలిం చాలని పేర్కొన్నారు.ఆయనతో పాటు ఐకెపి ఎ పి ఎం నరహరి, సి సి లు రాజేందర్, విజయ నిర్మల, వి వో లు బొడ్డు స్వప్న, మొలిగే స్వప్న, రెట్కతులు తదితరులు ఉన్నారు.



# జిల్లా జడ్జిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్పీ అశోక్ కుమార్

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లా ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి రత్న పద్మావతిని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం కోర్ట్ ప్రాంగణంలో కలిసి పూలమొక్క అందించారు.



# మృతుని కుటుంబానికి సహాయం

**సూర్య మెట్పల్లి**

పట్టణానికి చెందిన మరీ కుమార్ అనా రోగ్యంతో మరణించగా ఆయన కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో ఉండగా స్పందించిన పట్టణానికి చెందిన అమ్మ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకుడు. పుల్ల శ్రీనివాస్ గౌడ్ మంచి ర్యాల కు చెందిన రామోజీ నైనిక జన్మదినం సందర్భంగా అందించిన నిత్యావసర వస్తువు లను మృతుని కుటుంబానికి అందజేశాడు.



# చింతకుంట చెరువుల్లో గల్లంతైన యువకుని మృతదేహం లభ్యం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాలలో విషాదం నెలకొంది. జగిత్యాల పట్టణంలోని చింతకుంట శ్మశానంలో గత బుధవారం నానమ్మ కర్మకాండ కు వచ్చిన నీలి మల్లికార్జున్ అనే యువకుడు సమీపం లోని శ్మశానంలో స్నానం కోసం వెళ్ళి నీటిలో మునిగి గల్లంతయ్యాడు. గజ ఈతగాళ్ల సాయంతో పోలీసు లు గాలింపు చర్యలు చేపట్టగా గురువారం మృతదేహం లభ్యం అయ్యింది. కర్మకాండకు వచ్చి మృత్యువాత పడ్డ మల్లికార్జున్ మృతదేహాన్ని చూసి కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు.



# నేడు భూభారతి చట్టంపై అవగాహన సదస్సు

**సూర్య -కోరుట్ల**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం-2025 పైన కోరుట్ల పట్టణంలో నీ అష్టలక్ష్మి ఫంక్షన్ హాల్లో శుక్రవారం ఉదయం 10 గంటలకు రైతులకు అవగాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ అధికారులు తెలిపారు. ఇట్టి అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, కోరుట్ల ఆర్డీఓ జివాకర్ రెడ్డి హాజరు కానున్నట్లు వారు తెలిపారు .ఈ కార్యక్ర మానికి పట్టణము తో పాటు మండలంలోని రైతులు, అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పండ్లు పంపిణీ

**సూర్య సెంటినరీ కాలనీ**

కమాన్ మండల కేంద్రంలో మంచు మనోజ్ బాబు-యువసేన సుమన్ బాబు ఆధ్వర్యంలో శోభా నాగిరెడ్డి పదవ వర్ధంతి సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పాలు పండ్లు మజ్జిగ పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమా నాగిరెడ్డి ఎన్నో సేవా కార్యక్రమాలు, మంచి పనులు చేశారని వాళ్లను మర్చిపోలేని వ్యక్తులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మంచు మనోజ్ బాబు యువసేన యూత్ అండ్ వివిధ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.





నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

పెద్దపల్లి


శుక్రవారం 25 ఏప్రిల్ 2025 5


## పేద ప్రజలకు న్యాయం కోసమే భూ భారతి

**- ఎమ్మెల్యే విజ్జన్న - భూ భారతి చట్టంతో సాదా బైనామాలకు పరిష్కారం**
**- ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారి ఏర్పాటుకు చర్యలు**
**- మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు**

**సూర్య ఓదెల**

ఓదెల మండలంలోని లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ లో గురువారం నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే చింత కుంట విజయ రమణా రావు, కలెక్టర్ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ డి.వేణులతో కలిసి పాల్గొన్నారు. భూ భారతి చట్టంలోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ధరణి వ్యవస్థ వల్ల ఇబ్బంది పడని రైతు ఎవరూ లేరని అన్నారు. 15 నెలల నుంచి క్షుణ్ణంగా అధ్యయనం చేసి పేద ప్రజలకు న్యాయం జరిగేలా భూ భారతి చట్టం ప్రవేశ పెట్టారని అన్నారు. భూ భారతి చట్టం ప్రవేశం పెట్టడమే కాకుండా అధికారులను గ్రామాలకు పంపి భూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గం లో రైతులు పండించిన సన్న ధాన్యం నేడు మంచిర్యాల,ఆసిఫాబాద్,సిరిసిల్ల జిల్లాలకు కూడా తరలిస్తున్నామని అన్నారు. యాసంగి సీజన్‌లో కూడా ప్రభుత్వం క్వింటాల్ వడ్లకు 500 రూపా



యల బోనస్ అందిస్తుందని విజ్జన్న తెలిపారు. అనంతరం కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ సంబంధించిన 74 మందికి 74 లక్షల ఎనిమిది వేల 584 విలువ గల చెక్కులను సీఎంఆర్ఎఫ్ కు సంబంధించిన నూట 124 లబ్ధిదారులకు చెందిన 32 లక్షల 31,000 విలువ గల చెక్కుల ను అందించారు.

**- కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ**

చిన్న సన్న కారు రైతులు 2014 కంటే ముందు కొనుగోలు చేసిన గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ భూములకు మాత్రమే సాధా బైనామా పట్టా లబి స్తుందని అన్నారు. గడిచిన 12 ఏళ్ళలో సాధా బైనామా భూముల అనుభవంలో ఉన్న వారికి మాత్రమే దరఖాస్తులు పరిష్కారం అవుతాయని అన్నారు. భూ భారతి చట్టం ద్వారా పక్కగా భూ సరిహద్దులు నిర్ణయిస్తారని, రైతులకు, భూ హక్కు దారులకు ఉచిత న్యాయ సాయం అందుబాటులో ఉంటుందని అన్నారు. భూ భారతి చట్టం ప్రకారం అధికారులు అందించిన ఆర్డర్‌పై సంతృప్తి చెందకుంటే బాధితులు అప్పిల్ చేసుకునే అవకాశం ఉందని అన్నారు. వారసత్వం లేదా వీలునామా ద్వారా భూమిపై హక్కుల సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి రికార్డుల్లో మ్యూటేషన్ చేస్తారని, నిర్ణీత గడువు 30 రోజుల లోగా మ్యూటేషన్ పూర్తి చేయకుంటే ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందన్నారు. భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందన్నారు. భూముల విస్తీర్ణం మార్పులు చేర్పులకు అవకాశం ఉందని తెలిపారు. భవిష్య త్తులో మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లు భూమికి భూ దార్ కార్డు అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే విజయ రామారావు తోపాటు స్థానిక నాయకులు ప్రేమ్ సాగర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ ఆళ్ల సుమన రెడ్డి, డైరెక్టర్లు, మాజీ సర్పంచులు,ఎంపీటీసీలు రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, తహసిల్దార్ సునీత, రైతులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి చట్టం మళ్లీ వచ్చిన ఆర్వోఆర్ పద్ధతి

**- భూ భారతి చట్టంతో రైతులకు మేలు - భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమం**
**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**సూర్య ముత్తారం**

భూ భారతి చట్టం ద్వారా మళ్లీ పాత ఆర్వోఆర్ పద్ధతిలో భూమి పట్టా చేసుకోవచ్చని, భూ సమ స్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం ద్వారా రైతులకు మేలు జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. ముత్తారం మండల తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం భూ సమస్యల పరిష్కారానికి కీలకమైందని, రైతులు దీనిపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. పారదర్శకత, జవాబు దారీతనంతో పని చేసేలా ఈ చట్టాన్ని తయారు చేశారని అన్నారు. భూ భారతి చట్టం ద్వారా పక్కగా భూ సరిహద్దులు నిర్ణయిస్తారని, రైతు లకు, భూ హక్కుదారులకు ఉచిత న్యాయ సాయం అందుబాటులో ఉంటుందని అన్నారు.




భూ భారతి చట్టం ప్రకారం అధికారులు అందించిన ఆర్డర్ల పై సంతృప్తి చెందకుంటే బాధితులు అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని అన్నారు. వారసత్వం, వీలునామా ద్వారా భూమి పై హక్కులు సంక్రమిస్తే తహశీల్దార్ విచారణ జరిపి రికార్డుల్లో మ్యూటేషన్ చేస్తారని, నిర్ణీత గడువు 30 రోజులలోగా మ్యూటేషన్ పూర్తి చేయకుంటే ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరు గుతుందన్నారు. భూముల రిజిస్ట్రేషన్, మ్యూట ేషన్ ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరి పించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుంద న్నారు. భూముల విస్తీర్ణం మార్పులు చేర్పులకు అవకాశం ఉందని తెలిపారు. భవిష్యత్తులో మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లు భూమికి భూ దార్ కార్డు అందించడం జరుగుతుందని అన్నారు. భూ భారతిలో సులభమైన పద్ధతిలో మాత్రమే ఉండి సులభంగా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుందని, తహశీల్దార్ నుండి సీసీఎల్ఏ వరకు అప్పీల్ చేసుకునే వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు. పెండింగ్ సాదా బైనా మాల పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, తహశీల్దార్ మధు సూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, పిఎసి ఎస్ చైర్మన్ అల్లాడి యాదగిరి రావు, మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ, మాజీ జెడ్పిటిసి నాగి నేని జగన్ మోహన్ రావు, బొల్నేని బుచ్చం రావు, తాటిపాముల శంకర్, గాదం శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, అల్లం పాపయ్య, మల్లయ్య, సంపత్ రావు, రైతులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి పాఠశాలలో ప్రవేశాల కొరకు ఆహ్వానం

**సూర్య, సెంటినరీ కాలనీ**


మందమర్రి పరిసర ప్రాంత ప్రజలకు స్థానిక సింగరేణి కాలరీస్ ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశాల కొరకు అడ్మిషన్లు ప్రారంభమైయినవని పాఠశాల కరస్పాండెంట్, పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్, ప్రధానోపాధ్యాయులు జే.పురుషోత్తంలు ఒక సంయుక్త ప్రకటనలో తెలియజేశారు. ఇట్టి ప్రవేశాలు ఏప్రిల్ 24వ తేదీ



నుంచి జూన్ 30వ తేదీ వరకు జరుగుతాయని వారు తెలియజేశారు. కావున ఇట్టి అవకాశాన్ని మందమర్రి పరిసర సింగరేణి ఉద్యోగుల పిల్లలు మరియు నిర్వాసిత ప్రాంతాల ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని తెలియ జేశారు. పూర్తి వివరములకు సింగరేణి పాఠశాలలో ప్రతిరోజు ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 01.00 గంటల వరకు పాఠశాలకు వచ్చి నేరుగా ప్రవేశాలను పొంద గలరని తెలియజేశారు.

## గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరైన ప్రభుత్వ విప్

**సూర్య ధర్మారం**



ధర్మారం మండల కేంద్రం లోని ప్రముఖ వ్యాపార వేత్త జైన ఈశ్వర్ నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి ధర్మపురి శాసనసభ్యులు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొనీ శుభాకాంక్షలు తెలియజేశారు.అయన వెంట వెల్గటూరు మాజీ ఎంపీపీ పోనుగంటి శ్రీనివాస్ రావు, ఏఎంసి చైర్మెన్ రూపుల నాయక్, ధర్మారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాగిరెడ్డి తిరుపతి రెడ్డిలు ఉన్నారు.

## న్యాయవాదులు విధుల బహిష్కరణ

**సూర్య- సుల్తానాబాద్**



జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో అమాయక పర్యాటకు లపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ శుక్రవారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులు బహిష్కరించారు. అనంతరం మృతుల కుటుంబా లకు సంతాపంగా మౌనం పాటించారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయ వాదులు భూసారపు బాలకిషన్ ప్రసాద్, ఆలూరి శ్రీనివాసరావులు మాట్లాడు తూ పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి హేయమైనదని, ఇలాంటి ఘటన దేశ సమగ్రతను దెబ్బతీయలేవని, దేశ భద్రతకు మద్దతుగా ప్రతి పౌరుడు ఐక్యం గా నిలవాల్సిన అవసరం ఉందని అన్నారు. దుండగులను గుర్తించి కఠి నంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని, భద్రతా సంస్థలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బోయిని భూమయ్య, ఏజీపీ దూడం ఆంజనేయులు, న్యాయవాదులు పబ్బతి లక్ష్మీకాంత్ రెడ్డి, వొడ్నాల రవీందర్, ఆవునూరి సత్యనారాయణ, చీకటి సంతోష్, జోగుల రమేష్, పెగడ శ్యామ్, ఆవుల శివకృష్ణ, గుడ్ల వెంకటేష్‌తో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

## కాశ్మీర్ మృతులకు నివాళి అర్పించిన ఉపాధి కూలీలు

**సూర్య,మంథని రూరల్**



మంథని మండలం లోని విలోచవరం గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గురు వారం ఉపాధి హామీ కూలీలు కాశ్మీర్ మృతులకు మౌనం పాటించి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సంద ర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ మాటా డుతూ కాశ్మీర్లోని హల్గాం ప్రాంతంలో పర్యాటకులపై ఉగ్రవాదులు విచక్షణ రహితంగా కాల్పులు జరిపి 28 మందిని అమాయక ప్రజలను పొట్టన పెట్టుకున్నారనీ అన్నారు.అతి క్రూరమైన ఈ చర్యను వ్యవసాయ కార్మిక సంఘం తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు.ఈ సందర్భంగా మృతుల కుటుం బాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.మృతుల కుటుంబాలకు 50 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలన్నారు.ఉగ్రవాదాన్ని ఉక్కు పాదంతో అణిచివేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలో సత్తా చాటిన శ్రీ సంజన

**సూర్య - పెద్దపల్లి రూరల్**

ఎలిగేడు మండలంలోని ర్యాకల్ దేవ్ పల్లి గ్రామానికి చెందిన మద్దపల్లి రాజ్ కుమార్ రమాదేవిల కూతురు మద్దపల్లి శ్రీ సంజన ఇంటర్ పరీక్షలో సత్తా చాటారు. కరీంనగర్‌లోని శ్రీ చైతన్య జూనియర్ కాలేజ్‌లు చదివిన శ్రీ సంజన 470/465 మార్కులు సాధిం చటం పట్ల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.



# భూ సమస్యల పరిష్కారానికి ,,భూ,, భారతి

## - చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

సూర్య మల్యాల



భూ సమస్య లు పరిష్కారానికి భూ భారతి పరిష్కారం చూపుతుందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు గురువారం మల్యాల మండలం ముత్యంపేట రెడ్డి ఫంక్షన్ హాల్ లో భూభారతి ఆర్ ఓ ఆర్ చట్టాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తో కలిసి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ భూభారతి చట్టం వందేళ్ల వరకు రైతులకు భూ సమస్యలు లేకుండా చేస్తుంద న్నారు రైతుల పక్షపాతిగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందన్నారు సీఎం రేవంత్ రెడ్డి భూభారతి చట్టం అమలు చేస్తుందన్నారు గత గతంలో బిఆర్ఎస్ పాలలోని రైతులు ధరణి వ్యవస్థ ద్వారా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కున్నారు భూ భారతి చట్టాన్ని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా నూతన చట్టాన్ని ప్రారంభించడం సంతోషం ఉందన్నారు అలాగే జిల్లాకలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ తెల్ల కాగితాలపై కొనుగోలు చేసిన సాదా బైనా మా భూములు బట్టలు అందించాలని గత ప్రభు త్వం తీసుకున్న దరఖాస్తుల పరిష్కారం పై ధరణి లో అవకాశం లేనందున హైకోర్టు స్టే విధించిం దని పెండింగ్ సాదా బైనామా పరిష్కారం కోసం భూభారతి చట్టం సెక్షన్ 6 క్రింద ఆర్డీవోలకు బాధ్యతలు అందించిందని అన్నారుఈ కార్యక్రమ ంలో ఆర్డిఓ పి మధుసూదన్ తహశీల్దార్ మునేందర్ ఎంపీడీవో స్వాతి మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్ మాజీ ఎంపీపీ దారం ఆదిరెడ్డి మల్యాల తక్కలపల్లి సింగల్ విండో చైర్మన్ లు ముత్యాల రామలింగా రెడ్డి తొట్ల చంద్రశేఖర్ వ్యవసాయ మండల అధికారి చంద్ర దీపక్ కాంగ్రెస్ నాయకులు దొంగ ఆనందరెడ్డి వెల్మ లక్ష్మారెడ్డి ముత్యం శంకర్ గౌడ్ శనిగారపు తిరుపతి నేరెళ్ల సతీష్ రెడ్డి గడిగోపుల రమేష్ ముత్యాల నరసింహారెడ్డి తాళ్ల హరినాథ్ దిండు ప్రవీణ్ కుమార్ ముప్పారపు సాగర్ దూడం రామాంజనేయులు కటికం వినయ్ నక్క అనిల్ బివి రమణ కొండబత్తి అనిల్ కుమార్ తదితరు పాల్గొన్నారు

# మతం పేరుతో మారణకాండకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి

- పర్యాటకులపై దాడిని ఖండించిన ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్
- ఉగ్రవాదుల దాడిలో మరణించిన వారికి నివాళులు

సూర్య జగిత్యాల



జమ్మూ కాశ్మీర్ పహల్గాం లో హిందూ పర్యాట కులను టార్గెట్ చేస్తూ ఉగ్రవాదులు జరిపిన మారణకాండను జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్ తీవ్రంగా ఖండించారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో ఉగ్రవాదుల దాడిలో మరణించిన వారి ఆత్మశాంతి కలగా లని ప్రార్థిస్తూ,మౌనం వహించి,కొవ్వొత్తులు వెలిగించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పహల్గావ్ సంఘటన చాలా దురదృ ష్టకరమని,100 పైగా దేశాలు ఉగ్రదాడిని ఖండించి భారత్ కు అండగా నిలిచాయన్నారు.ఉగ్ర వాదులు మతం పేరుతో హిందూ పర్యాట కులను చంపడం అనేది కొన్ని మతతత్వ శక్తులు రెచ్చగొట్టే అవకాశం ఉంది.మత విద్వేషాలు రెచ్చగొట్టడం ప్రధాన కారణంగా కనిపిస్తుంది అన్నారు.ఇలాంటి సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,అమాయకులు బలి కాకుం డా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. పేదరికం పై అందరం కొట్లడాలి అని కుల మతాల చిచ్చులు పెట్టే కాదని అన్నారు. కశ్మీర్ లో పర్యాటకం దెబ్బతీయటం, మత విద్వేషాలు రెచ్చగొట్టడం వల్ల సెక్యులర్ భారత దేశంలో ఎలాంటి ప్రభావం ఉండదని అన్నారు.ఉగ్రవాదులను కేంద్ర ప్రభుత్వం తక్షణమే పట్టుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

# మహిళా సొసైటీ ఏర్పాటు పై హర్షం

-ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్ కు ధన్యవాదాలు తెలిపిన మహిళలు

సూర్య జగిత్యాల



తమ ఎన్నో రోజుల కల నెరవేర్చా రంటూ ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజ య్ కుమార్ కు నరసింహుల పల్లె మత్స్య పారిశ్రామిక సొసైటీ మహి ళలు ధన్యవాదాలు తెలిపారు. గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మత్స్యకార పారిశ్రామిక సొసైటీ ఎన్నో రోజుల మా కల నెరవేరింది డాక్టర్ సంజయ్ కుమార్ ఎమ్మెల్యే నెరవేర్చారు అంటూ మహిళా సొసైటీ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.ఫిషరీస్ డిపార్ట్మెంట్ డి ఎఫ్ ఓ డాక్టర్ విజయ భారతి కి కృతజ్ఞతలు తెలిపారు. మహిళా సంఘం తరపున నూతి కట్ల లావణ్య గుమ్మల సరిత, గుమ్ముల లక్ష్మి, మేడి స్వరూప, దుసమూడి గంగా లక్ష్మి, గుమ్ముల లత, జల్లా భాగ్యవి, ఆర్మూరు శోభ, ఆర్మూర్ రాధ, గుమ్ము ల పోచమ్మ, గుమ్ముల లింగవ, జల్లా అమ్మాయి, గుమ్ముల మంజుల, దూస మూడి గంగవ్వ గుమ్ముల భవాని, జెల్ల లావణ్య, శాఖ పురం జమున, గుమ్ముల కొమురక్క పాల్గొన్నారు.

# సహకార సంఘం ను సందర్శించిన టి స్కాబ్ అధికారులు

సూర్య,రాయికల్



కరీంనగర్ జిల్లా సహకార సంఘాల సెక్రటరీ,సిబ్బంది మల్టీ పర్పస్ బిజినెస్ డెవలప్మెంట్ వర్క్ షాప్ లో భాగంగా టిస్కాబ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి. రాయికల్ సహకార సంఘంను సందర్శించి,రాయికల్ సంఘంలోని వివిధ రకములైన లావాదేవీలు,బిజినెస్ గురించి వివిధ సంఘాల సీఈఓ, సిబ్బంది కి వివరంగా తెలియచేసారు.ఈ సందర్భంగా సంఘం యొక్క లోన్స్ డిపాజిట్స్ గురించి అడిగి తెలుసుకున్నారు.లోన్స్ డిపాజిట్స్ అప్లికేషన్ ఫార్మ్స్, లెడ్జర్ ల నిర్వహణ,ఫర్టిలైజర్,పేస్టిసైడ్స్, గురించి వివరించారు. సంఘం యొక్క గోదాంల నిర్వహణ, సామర్థ్యం తెలుసుకున్నారు.ఈ సందర్భంగా టిస్కాబ్ సి.టి.ఐ అధికారులు టీ. విజయ శంకర్, కే.సంపత్ కుమార్ మాట్లాడుతూ సంఘం పని తీరును పరిశీలించి అభినందించారు. సంఘం గత 5 సంవత్సరాలనుండి 15%చొప్పున లాభాలు పెంచుకుం టుందని జిల్లాలోని ఇతర సంఘాలకు ఆదర్శంగా ఉందని తెలిపారు.సంఘ సేవ కార్యక్రమం లో భాగంగా సభ్యుల కు ఇన్సూరెన్స్ కల్పిస్తుందని, సభ్యులు మరణించిన దహన సంస్కారాలకు 10వేల చెల్లించటం,వాటర్ ప్లాంట్ స్థాపించి మంచి నీటిని అందిస్తుందని,సంఘం లాభాలలో నుండి సభ్యులకు 10% డివిడెంట్ అందించటం వంటి కార్యక్రమం ల గురించి అధికారులు గుర్తించి,ఇతర సంఘాలు కూడా ఈ విధంగా కార్యక్రమలు చేయాలనీ సూచించారు.ఈ కార్యక్రమం లో కేడి సీసీబి ఎ.జి. ఎం.మహే ష్, కోరుట్ల మేనేజర్ మున్వార్ అలీ, రాయికల్ మేనేజర్ మార్కండయ్య,ఫీల్డ్ ఆఫీసర్ అనిల్ కుమార్,సొసైటీ ఛైర్మెన్ ఏనుగు మల్లారెడ్డి వైస్ ఛైర్మెన్ బేతి మోహన్ రెడ్డి, సీఈఓ ఎలిగేటి రవికుమార్, సీఈఓ కటుకం జగదీశ్ సంఘ సిబ్బంది, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని సంఘ సీఈఓ లు సిబ్బంది పాల్గొన్నారు.

# పర్యాటకులపై దాడిని ఖండిస్తున్నాం

## - బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సురభి

సూర్య - కథలాపూర్



జమ్మూ కాశ్మీర్ లోని పహాల్గంలో పర్యాటకులపై ఉగ్ర మూకల దాడిని ఖండిస్తున్నామని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సురభి నవీన్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో గురువారం మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు మల్యాల మారుతి ఆధ్వర్యంలో ఉగ్రవాదుల దాడులో అసువులు బాసిన పర్యాటకులకు నివాళు లు అర్పించి కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఉగ్రవాదులు నశించాలి, పాకి స్తాన్ ఖబడ్దార్ అంటు నినాదాల చేశారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు కోడిపెల్లి గోపాల్ రెడ్డి, బిజెపి నాయకులు కథలపురం మహేష్, గడ్డం జీవన్ రెడ్డి, కల్లేడ రాజ ప్రసాద్, దండిగ లింగం, రాజేష్, గంగ మల్లయ్య, శివ, భూమయ్య ,శ్రీకర్, చారి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

సూర్య కొడిమ్యాల



కొడిమ్యాల క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో U-17 బాయ్స్ టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ని ఈ రోజు కొడిమ్యాల SI సందీప్ కుమార్ గారు ZPHS స్కూల్ గ్రౌండ్ లో ప్రారంభించారు.ఈ టోర్నమెంట్ లో కొడిమ్యాల మండల్ గ్రామాల 8 టీం లు పాల్గొన్నాయి. ఇట్టి టోర్నమెంట్ లీగ్ కం నాక్ ఔట్ పద్దతిలో ఆడించబదుతుందని తెలిపారు.ఆర్గనైజెషన్ : కొడిమ్యాల క్రికెట్ క్లబ్ అధ్యక్షులు :రాపర్తి లక్ష్మణ్,కార్యదర్శి :డేవిడ్ సన్,సభ్యులు :మొగిలి శేఖర్, చొక్కాలు నాగార్జున, సల్మాన్, నాగరాజు, సుమంత్ పాల్గొన్నారు

# నేడు కొడిమ్యాల బంద్

సూర్య కొడిమ్యాల

హిందువులనే లక్ష్యంగా చేస్తూ ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలోశుక్రవారం కొడిమ్యాల్ బందుకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు అన్ని వ్యాపారులు సంస్థలు విద్యాసంస్థలు హొటల్ షాపింగ్ మాల్ స్వచ్ఛందంగా శాంతియుతంగా బంద్ పాటించాలని కోరారు.

# ఉగ్రదాడిపై నిరసన

తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి

కశ్మీర్‌లో పర్యాటకులపై ఉగ్రవాదులు చేసిన దాడికి తిమ్మాపూర్ ప్రెస్ క?బ్ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం అలు?నూర్ చౌరస్తాలో నిరసన తెలిపారు. పెహల్గాంలో ముష్కరుల దాడనిని ప్రతినిధులు ముక్తకంఠంతో ఖండించారు. కాల్పుల్లో మృతిచెందినవారి ఆత్మశాంతి కి మౌనం పాటిం చారు. అనంతరం కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు. అనంతరం ప్రెస్క?బ్ అద్యక్షుడు బత్తుల రాకేశ్ మట్లాడుతూ కేంద్రం ఉగ్రవాదులను గుర్తించి కఠిన శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. మృతుల కుటుంబా లకు ఇంటికి ఒక ఉద్యోగ భద్రత కల్పించాలని, వారి కుటుంబ సభ్యులకు పరిహారం పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బత్తుల రాకేష్, గౌరవాధ్యక్షుడు ముసుకు లక్ష్మారెడ్డి, ఉపాధ్యక్షు లు నాగేల్లి ఆంజనేయులు, అబ్దుల్ రహీం, టియుడబ్ల్యూజే జిల్లా కార్యవర్గ సభ్యులు సిరిసిల్ల అనిల్, తిమ్మాపూర్ మండల ప్రెస్ క్లబ్ సహాయ కార్యదర్శి కొంపెల్లి సతీష్, జాప నాగరాజు, మాతంగి రవీందర్, బొమ్మాడి విజయ్ కుమార్, కొమ్మెర రాజిరెడ్డి, లంక స్వామి, మర్రి రవీందర్, నాయకులు జాప రత్నాకర్ రెడ్డి, సిల్ల పరశురాములు, సింగం శ్రీను, బుర్ర కనకయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యుల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల నివాళి

సూర్య,రాయికల్




రాయికల్ మండల గ్రామీణ వైద్యుల ఆధ్వర్యంలో అమరులైన యాత్రికుల కోసం కొవ్వొత్తుల నివాళి అర్పించారు.జమ్మూ కాశ్మీర్ పహాల్గం లో పర్యత కులపై జరిగిన ఉగ్రవాదుల దాడిలో 20మందికి పైగా మృతి చెంద డం జరిగిందని,ఇది చాలా బాధాకరం అని, అలాగే కాల్పుల్లో గాయపడిన వారు కూడా చాలా మంది ఉన్నారు వారు కూడా త్వరగా కోలుకోవాలని అన్నారు .అలాగే మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని మౌనం పాటిం చారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చెలిమెల మల్లేశం,ప్రధాన కార్యదర్శి రొట్టె శ్రీధర్ ,క్యాషియర్ మహ్మద్ సమీర్,గౌరవ అధ్యక్షులు కట్కాం శ్రీనివాస్,గౌరవ సలహా దారులు పిప్పోజి మహేందర్ బాబు, కార్యవర్గ సభ్యులు బైరీ సుకేశ్, అస్లాం,దాసరి గంగాధర్, కట్కం శివ కుమార్,పరిపెల్లి మహేష్,రొండ్ల రాజేశం,మోర శంకర్, వెంకటస్వామి, రామకృష్ణ,మామిడాల రాజేష్,బొమ్మకంటి అనిల్ కుమార్,తదితరులు పాల్గొన్నారు

# చిన్నారిని ఆశీర్వదించిన మాజీ జెడ్పిటిసి నాగినేని

సూర్య ముత్తారం



చిన్నారిని ఆశీర్వదించిన మాజీ జెడ్పిటిసి నాగినేని జగన్ మోహన్ రావు. ముత్తారం మండల కేంద్రానికి చెందిన పోస్ట్మాన్ మిన్నాపురం అశోక్ వరలక్ష్మి దంపతుల కూతురు లాస్య నూతన వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బొల్నేని బుచ్చం రావు, తాటిపాముల శంకర్, శేరు స్వామి, చింతల రమేష్, కుమారస్వామి, రవీందర్, వొల్లాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీరన్న జాతరలో పోచమ్మ బోనాలు

సూర్య, సెంటినరీ కాలనీ



కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామంలో బీరన్న ఉత్సవాల్లో భాగంగా పోచమ్మ బోనాల జాతర ప్రారంభం అయింది. మహిళలు బోనాలతో ఊరేగింపు నిర్వహిం చారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారీగా భక్తులు పాల్గొన్నారు.

### వక్ఫ్ సవరణ చట్టంతో

# పేద మధ్యతరగతి ముస్లిం సమాజానికి ఎంతో మేలు

**- బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి పోరెడ్డి కిషోర్ రెడ్డి**



**సూర్య కరీంనగర్**

వక్ఫ్ నిబంధనలో పారదర్శకత, జవాబు దారీతనాన్ని మెరుగుపరచడానికి, పేద మధ్యతరగతి ముస్లింల ప్రయోజనాలు, సంక్షేమం అభివృద్ధి కోసం మోడీ ప్రభుత్వం వక్ఫ్‌పై సవరణలు చేపట్టిందని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి పోరెడ్డి కిషోర్ రెడ్డి తెలిపారు. బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి అధ్యక్షతన గురువారం రోజున కరీంనగర్లోని పార్లమెంట్ కార్యాలయంలో వక్ఫ్ చట్ట సవరణ -2025 జన జాగరణ అభియాన్ కరీంనగర్ జిల్లా కార్యశాల ప్రోగ్రాం జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా వక్తగా హాజరైన బిజెపి ఆయన మాట్లాడుతూ వక్ఫ్ అనేది ఇస్లామిక్ చట్ట ప్రకారం ఇవ్వబడిన తిరిగి ఇవ్వలేని దాతృత్వ నిధి అన్నారు. భారత దేశంలో 1996 నుండి వక్ఫ్ చట్టం అమల్లోకి వచ్చిందని తెలిపారు. 2018 కేంద్రీయ వక్ఫ్ పరిషత్ నివేదిక ప్రకారం భారత్లో 10 లక్షల కోట్లకు పైగా అంచనా విలువ కలిగిన ఎనిమిది లక్షల ఎకరాలకు పైగా వక్ఫ్‌కు ఆస్తులు ఉన్నాయని తెలిపారు. అయితే వక్ఫ్ యొక్క పాలన వ్యవస్థ బలహీనంగా ఉండి, బోర్డులో ఎవరు ఎవరికి జవాబుదారిగా ఉండడం లేదని, ఆ కారణం చేతనే మోడీ ప్రభుత్వం వక్ఫ్ వ్యవస్థను క్రమబద్ధీకరించడానికి వీలుగా వక్ఫ్(సవరణ) చట్టం-2025ను ప్రవేశ పెట్టిందన్నారు. ప్రధానంగా వక్ఫ్ పెద్ద మొత్తంలో ఆస్తులు కలిగి ఉన్న ముస్లిం సమాజ ప్రయోజనాలు,సంక్షేమం అభివృద్ధి కోసం వక్ఫ్ పనిచేసిన దాఖలాలు ఏమీ లేవని, ముస్లిం సమాజాన్ని దోచుకుందని ఆరోపించారు. ముస్లిం ప్రజా సంక్షేమం కోసం ఏర్పాటుచేసిన వక్ఫ్ భారత్లో అన్నింటికన్నా పెద్ద స్కామ్‌గా తయారైందన్నారు. లక్షల కోట్ల ఆస్తులు కలిగి ఉన్న వక్ఫ్ ముస్లిం సమాజ సంక్షేమ, అభివృద్ధి కోసం ఏనాడు ఆలోచన చేయలేదన్నారు. ఈరోజుకి 31 శాతం ముస్లింలు దారిద్య్రరేఖకు దిగువనే జీవితాలను గడుపుతున్నారని, వారికి చేయూతనివ్వాలనే ఆలోచన వక్ఫ్ ఏనాడూ చేయలేదన్నారు. ఇట్టి ప్రోగ్రాంలో మాజీ మేయర్ సునీల్ రావు, బిజెపి రాష్ట్ర మహిళా నాయకురాలు సుంకర మౌనిక, నిర్మల దేవి, మాజీ డిప్యూటీ మేయర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగుగ్గిలపు రమేష్, కోమల ఆంజనేయులు, కన్నబోయిన ఓదెలు, వాసాల రమేష్, పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకటరెడ్డి, సాయిని మల్లేశం, మైనార్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు సోమిడి వేణు ప్రసాద్, మహిళా మోర్చా అధ్యక్షురాలు చొప్పరి జయశ్రీ,సిద్ధిపేట జిల్లా మాజీ అధ్యక్షులు మోహన్ రెడ్డి, పుప్పాల రఘు, ఎన్నం ప్రకాష్, బల్బీర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రనీడలో మసకబారిన ఆమె జీవితం...

**- చీకటి తలరాత రాసుకున్న అతుకుల కాగితం...**
**- అదొక ప్రకృతి అందాల కాశ్మీర్ విహార యాత్ర కాదు... కాదు...**
**- పర్యాటకుల అస్తిత్వం చెరిపి**
**- తూటాలకు ప్రాణాలు తీసి గంగలోన అస్థికలు కలిపే కాశీ విషాద యాత్ర...**
**- బెల్లపు ఎస్ఐ స్వామి**

**సూర్య, వీణవంక**

వారొక అందాల జంట... చూసే వారికి కనుల పంట .. ముక్కోటి దేవతల దీవెనల నడుమ జరిగిన మూడుముళ్ళ ఆ కల్యాణం మరుక్షణమే నేలకొరిగి ముళ్ల బాటగా మారిన తరుణం అగ్ని సాక్షిగా ఏడు అడుగులు వేసి ఆరు రోజులు గడిచిన వేళ ఆ అమ్మాయి బ్రతుకులో ఇక ఎన్నటికి ఆరని చితి మంటల మేళా... కోరుకున్న వాడితో-కొండంత ప్రేమతో అండ ఉంటాడని... వెంట నడుస్తాడని కోటి ఆశలతో కుంకుమ పువ్వుతో వెనుదిరుగాలని అనుకుంటే ఉగ్ర ఉప్పెన ముంచుకొచ్చి పసుపు కుంకామాలు మంటకలిసే... తీపి కబుర్లతో కాలం గడిపే క్షణాలు తీవ్రవాదం తీసుకెళ్ళే తిరిగిరాని లోకాలు.... ప్రతి ఆడ పిల్లకు మరో పుట్టుక వివాహం... పతి తోడు రాని ఒంటి నడక... విషాదం...ప్రకృతి విహారం కోసం పయనమైతే... పగబట్టి ఉగ్రవాదం పతనం చేస్తే తప్పు ఎవ్వరిని బట్టాలి...? తుప్పు ఎవ్వరిది దులపాలి...? భద్రత లేని భారతంలో పుట్టించిన ఆ దేవుడిదా...? మతం పేరుతో ఖతం చేసే ఈ మనుషులదా.... స్వదేశములో ఇంత విద్వేషమా...! ఆ ప్రదేశం ఏమన్నా విదేశమా....? దేహాలకు రక్షణ లేని దేశంలో మానవజాతి మనుగడ సాగించేది ఎలా...? శత్రు దేశాలపై దండెత్తే మరో ఎత్తుగడే పరిష్కారమా...?విరోధి దేశంతో వీరోచితంగా పోరాడి నెగ్గితే అనుచితంగా ఒరిగిన ప్రాణాలు తిరిగి వస్తాయా...! ఖర్చయి రాలిన అశ్రు ధారలు వెనక్కి కురుస్తాయా... ! ఆరు నూరైనా ప్రపంచ వ్యాప్తంగా ఉగ్రవాదం... ఉన్మాదం నశించాలి.... ఏది ఏమైనా విశ్వ వ్యాప్తంగా సోదర భావం....మానవత్వం వికసించాలి.

# కాకతీయ పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్స్

**సూర్య కరీంనగర్**



నగరంలోని కట్ట రాంపూర్‌లో గల కాకతీయ స్మార్ట్ కిడ్స్ పాఠశాలలో గురువారం రోజున ప్రీ ప్రైమరీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమమును ఎంతో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తమ విద్యాభ్యాసాన్ని పూర్తిచేసి



మధురానుభూతిని పొందే సంబరాన్ని గ్రాడ్యుయేషన్ డేగా తమ పాఠశాలలో నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమమునకు చిన్నారుల తల్లిదండ్రులు విచ్చేసి తమ చిన్నారులు గ్రాడ్యుయేషన్ డ్రెస్ లలో సర్టిఫికెట్ తీసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. అలాగే పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సెల్ఫీ బోర్డు వద్ద తమ చిన్నారులను గ్రాడ్యుయేషన్ డ్రెస్ లో సెల్ఫీ ఫోటోలతో పాఠశాల ఆవరణలో చాలా బిజీగా గడిపారు.పాఠశాల కరస్పాండెంట్ గున్నాల క్రాంతి కుమార్ మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా మా బడ్జెట్ పాఠశాలలో కూడా ప్రతి ప్రోగ్రాంను సెలబ్రేట్ చేసుకుంటూ తక్కువ ఫీజులకే అత్యున్నత విద్యను అందిస్తున్నామని, అలాగే పాఠశాలలో ఏ కార్యక్రమం నిర్వహించిన అధిక సంఖ్యలో విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు హాజరవడం ఎంతో సంతోషంగా ఉందని, వచ్చే విద్యా సంవత్సరం కూడా మా విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రుల సహాయ సహకారాలు, ఆశీర్వాదాలు మాపై ఇలాగే ఉండాలని కోరుకుంటున్నాము అని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గున్నాల క్రాంతి కుమార్, ప్రిన్సిపల్ అర్చన, అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## చిన్నారులకు ఆట వస్తువుల వితరణ

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్‌లో మేము సైతం యువసేన ఫౌండేషన్, కరీంనగర్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళా సంఘం ఆధ్వర్యంలో భాసెట్టి అశ్విన్ కుమార్ జ్ఞాపకార్థం కూలీ పని చేసుకునే వారికి వారి యొక్క కుటుంబ సభ్యులు అన్నప్రసాదా వితరణ చేశారు. వేసవి సెలవులు సందర్భంగా పిల్లలకు ఆడుకోవడానికి బాల్స్ బ్యాట్ చెస్ బోర్డ్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ మహిళా సంఘం అధ్యక్షురాలు చకిలం స్వప్న శ్రీనివాస్ అనురూప్ రమేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఉత్తమ విద్యతో ఉన్నతంగా ఎదగాలి

**- ఇంటర్ టాపర్ విద్యార్థినిని అభినందించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**సూర్య గంగాధర**



విద్యార్థులు ఉత్తమ విద్యను అభ్యసించి అత్యున్నతంగా ఎదగాలని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు. గంగాధర మోడల్ పాఠశాలలో ఇంటర్ ఎంపీసీలో నాగిరెడ్డి పూర్ గ్రామానికి చెందిన మొగిలిపాలం మేఘన ఇంటర్‌లో టాప్ మార్కులు సాధించి ఆదర్శంగా నిలిచిందన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో మంచి విద్యను అభ్యసించి ఉన్నతంగా ఎదిగితే పాఠశాలకు, తల్లిదండ్రులకు గ్రామానికి గర్వకారణం అన్నారు. అత్యధిక మార్కు సాధించిన వెనుక తల్లిదండ్రుల కృషి ఉందన్నారు. ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని మంచి విద్యను అభ్యసించి గ్రామ మండల స్థాయి జిల్లా స్థాయి తో పాటు రాష్ట్రస్థాయి ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు కడారి కుమారస్వామి, విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉన్నారు

## అగ్ని ప్రమాదం

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్‌లో శాతవాహన విశ్వ విద్యాలయంలో ఎండి పోయిన చెట్లుకి అగ్ని ప్రమాదం జరిగింది. ఇది తెలుసుకున్న యూనివర్సిటీ అధికారులు హుటాహుటిన ఫైర్ ఆఫీసర్ కరీంనగర్ డిస్టిక్ శ్రీనివాస్ రెడ్డి, రాజ్ కుమార్ వెళ్ళారు. ఇక్కడి ఫైర్ ఇంజన్లు సరిపోకపోవడం వలన మానకొండూరు నుంచి కూడా రెండు ట్యాంకర్లను తెప్పించారు. మానకొండూర్ భూదయ్య వారి సిబ్బందితో వచ్చి ప్రమాదం జరగకుండా చూడడం జరిగింది. ఆస్తి నష్టం ప్రాణాపాయం జరగకుండా కాపాడారు. సిబ్బంది శాతవాహన యూనివర్సిటీ అధికారులు వారిని అభినందించారు.

## ఛలో వరంగల్ బిఆర్ఎస్ రజతోత్సవ సభ విజయవంతం చేయాలి

**- మాజీ ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి**


**సూర్య, వీణవంక**



ఈనెల 27న జరిగే రజితోత్సవ సభను విజయవంతం చేయాలని మాజీ ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి తెలిపారు. వీణవంక మండలంలోని టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సభను విజయవంతం చేయాలని వారన్నారు.

## చొప్పదండి మండల బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులుగా రాజ్ కుమార్

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి మండలం కొలిమికుంట గ్రామానికి చెందిన ఎగోల్లపు రాజకుమార్ గౌడ్‌ను తెలంగాణ రాష్ట్ర బి సి సంక్షేమ సంఘం చొప్ప దండి మండల అధ్యక్షులుగా నియమిస్తూ రాష్ట్ర బి సి సంఘం జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా బి సిల సంక్షేమం కోసం కృషి చేయాలని సూచించారు.రాజ్ కుమార్ మాట్లాడుతూ పదవిలో నియమించినందుకు జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్, జాతీయ అధ్యక్షులు జజుల శ్రీనివాస్ గౌడ్, జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు తాళ్ళపల్లి శ్రీనివాస్ గౌడ్, ఉమ్మడి జిల్లా బి సి సంఘం అధ్యక్షులు ఎన్నం ప్రకాష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆర్టీసీ బస్సు ధ్వంసం చేసిన వారిపై కేసు నమోదు

**సూర్య గన్నేరువరం**

కరీంనగర్ నుండి చొక్కారావుపల్లికి వస్తున్న ఆర్టీసీ బస్సు జంగపల్లి చెరుకొనే సరికి అక్కడ ముదిరాజ్ కులానికి చెందిన వాళ్ళు బోనాల పండగ చేసుకుంటూ రోడ్డు ప్రయాణానికి అంతరాయం కలగించారు. బస్సు డ్రైవర్ కండక్టర్, అందులోని ప్రయాణీకులు దారి ఇవ్వమని అడిగినందుకు ప్రయాణికిడిని కొట్టి బస్సు అద్దం పగలగొట్టారని ఆర్టీసీ డ్రైవర్ మొండయ్య దరకాస్తు మేరకు చింతల రమేష్ మరికొందరిపై కేసు నమోదు చేయదమైనది.

# అసలు ఏమైంది ఈ ఖాకీ గుండెలకు...?

## - ఉక్కు గుండెలు కాస్త ఉట్టి గుండెలుగా ఎందుకు మారుతున్నాయి.....?

## - కన్నీళ్ల కారణం కనుక్కోలేక మరణం వైపు ఎందుకు మొగ్గు చూపుతున్నాయి....?

బాకీలు తీర్చలేక ఒకరు..... బాధలు పడలేక ఇంకొకరు..... మానసిక వేదనతో మరొకరు..... విధుల ఒత్తిడిలో ప్రతి ఒక్కరూ.... ఇలా రోజు కొకరు నేల రాలుతుంటే కన్నీళ్లు కార్చడం తప్ప తోటి సమాజం చేసేది ఏదైనా ఉందా సాటి ఈ పోలీసులకు. దినం ఒక పోలీస్ మరణం చూస్తుంటే గుండెలు బరువెక్కుతున్నాయి. ఖాకీ దుస్తులు ధరించి బయటకు కఠినంగా కన్పించే పోలీసుల ఎదమాటున ఎన్ని బాధలున్నాయో ఎవరికెరుక అని హైదరాబాద్ ఎస్ఐ-సిఐడి బెల్లపు స్వామి ఆవేదనను వ్యక్తం చేశారు. సాధారణంగా బ్రతుకుదెరువు కొరకు ఉద్యోగం చేస్తారు కానీ పోలీస్ ఉద్యోగం అందుకు కాస్త భిన్నమైందని, నేడు బ్రతుకును బలి చేసుకునే దౌర్భాగ్యం గల ఏకైక ఉద్యోగంగా ఈ పోలీస్ ఉద్యోగం మారిపోతున్నదా అంటే వరుస సంఘ టనలు చూస్తుంటే అవుననే సమాధానం వినిపిస్తున్నాయని అన్నారు. ఒకప్పుడు కీకారణ్యంలో శత్రు మూకలపై ఎక్కుపెట్టిన తుపాకులు నేడు సొంత కణతలపైనే కాల్చుకునే దుస్థితి ఎందుకు వస్తుంది...? పరుగు పందెంలో నెగ్గిన పోలీస్ పురుగు మందు ముందు ఎందుకు ఓడిపోతున్నాడు....? ఒక్క మాటతో ఊరి జనాన్ని ఆపే శక్తి గల ఈ పోలీస్ ఒక్కసారిగా ఉన్నట్టు ఉండి ఉరి తాడుకు ఎందుకు బలి అవుతు న్నాడు....? దాదాపు సంవత్సరం పాటు కఠోర శ్రమకోర్చి చేసిన ఈ శిక్షణార్థులు ఎవరికి వారే మరణ శిక్ష ఎందుకు విధించుకుంటున్నారు....? అంటే దానికి కారణాలు అనేకం ఉంటాయి (మా)పోలీసులది 24 గంటల ఉద్యో గం అని మాటల్లో చెప్పుకున్నంత సులభం కాదు, కంటికి కునుకు లేకుండా మేల్కొని ఉండటం కాదు, రాత్రి ఉద్యోగం అంటే... ఉదయాన్నే ప్రజలను సంతోషంగా నిద్ర నుండి మేల్కొనేలా చేసే ఉద్యోగం ఈ పోలీస్ ఉద్యోగం అని, ప్రపంచం అంతా పండుగల్లో ఉంటే మాకు (మా) పోలీస్ ఉద్యోగమే ప్రపంచం అని తెలిపారు. సొంత సమయం లేక నిత్యం ఇబ్బంది పడ్డ పర్వాలేదు కానీ ఏ పండుగ అయినా జాతర అయినా గడబిడ లేకుండా జరగాలి అంటే (మా)పోలీసుల గస్తీ అనునిత్యం తప్పనిసరి అన్నారు. ఒత్తిడి అనేది ఒక ఒరవడిగా మారిపోయిందని, ఈ వృత్తిలో అందుకే దాని ముందు చిత్తయి పోతు న్నారు పోలీసులు. చట్టాలు రూపొందించే పాల కుల నుండి చట్టాలను గౌరవించే ప్రజలకు రక్ష ణగా నిలిచే విధి మాత్రమే కాదు అదే చట్టాలను ఎగ్గొట్టే నేరస్థులను అరికట్టే బాధ్యత కూడ అని, ఇలా రెండిటిని సమపాళ్ళలో తీసుకుని సమాజ శ్రేయస్సుకు పాటుపడే పవిత్రమైన ఉద్యోగం ఈ పోలీసులదని అన్నారు. అలాంటి పోలీస్ నేడు అలసిపోయి కూలిపోతుంటే కన్నుల వెంబడి కన్నీళ్లు రాలిపోతున్నాయని, ఓ నా తోటి పోలీస్ సోదరా..! చిటికె చేరుకునేంత తప్పు నువ్వేం చేశావ్...? గట్టి గుండె బలం నీది ఎట్టి పరిస్థితుల్లో దాన్ని ఆగిపోనివ్వకు, ఆకస్మిక నిర్ణయాలతో ఆగం చేయకు ఆలి, పిల్లలను. బ్రతుకు పోలీస్ సోదరా....నిండు నూరేళ్ళు.... వర్ధిల్లు పోలీస్ మిత్రుడా.... భువి ఉన్నన్నాళ్లు.

- హైదరాబాద్ ఎస్ఐ-సిఐడి బెల్లపు స్వామి

# రాజన్న ఆలయ అభివృద్ధికి బిర్లా ఏ1 - అదానీ సంస్థ 2 లక్షల విరాళం

సూర్య,వేములవాడ




శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి పనులకు గాను బిర్లా-ఏ 1సిమెంట్ సంస్థ వారు అదానీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ లో భాగమైన సందర్భంగా వారి యొక్క మొదటి సిమెంట్ లోడ్ రెండు లక్షల విలువగల సిమెంట్ బస్తాలను ఆ సంస్థకు చెందిన అధికారులు గురువారం విరాళంగా అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి కె.వినోద్, ఇంజనీరింగ్ విభాగానికి చెందిన అసిస్టెంట్ ఇంజనీర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం

## - లారీ ఆటో ఢీ కొని ఇద్దరు మృతి

## - పలువురికి తీవ్ర గాయాలు

సూర్య తిమ్మాపూర్/ కరీంనగర్ ప్రతినిధి



తిమ్మాపూర్ మండలం రేణికుంట పరిధిలోని రాజీవ్ రహదారిపై గురువారం ఉదయం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఘటనలో లారీ, ఆటో ఢీకొని ఇద్దరు మృతిచెందగా, ఆరుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. రేణికుంట శివారులోని ఆర్కే ఇండస్ట్రీస్ రైస్ మిల్ నుండి బియ్యం లోడుతో లారీ రాజీవ్ రహదారి పైకి వస్తుండగా బెజ్జంకి నుండి కరీంనగర్ వైపు వెళ్తున్న ఆటో ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్ కాసర్ల తిరుపతి అక్కడికక్కడే మృతిచెందగా ఆటోల ప్రయాణిస్తున్న బిరెడ్డి నక్షత్రమ్మ కరీంనగర్లో చికిత్స పొందుతూ మృతి చెందింది. గాయపడిన క్షతగాత్రులను అంబులెన్సులో కరీంనగర్ లోని ఆసుపత్రికి తరలించారు. ఎల్ఎండి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# మాదకద్రవ్యాల నివారణలో యువత భాగస్వాములు కావాలి

## - ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని జీవితంలో ముందుకు సాగాలి - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

సూర్య జగిత్యాల

మాదకద్రవ్యాల వినియోగం సమాజాన్ని హింస, అనారోగ్యం, నైతిక విలువల పతనం వంటి అనేక దుష్ప్రభావాల వైపు నడిపిస్తోందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే పరిణామాల పై అవగాహన చేయడంతో పాటు వినియోగించడం వల్ల కలిగే నష్టాలపై యువతకు, పాఠశాల, కళాశాల విద్యార్థులకు దిశా నిర్దేశం చేసే కార్యక్రమం లో బాగంగా గురువారం పొలాస వ్యవసాయ కళాశాలలో జిల్లా పోలీసు శాఖ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సమాజం నుంచి యువత మంచిని మాత్రమే నేర్చుకోవాలని చెడు వ్యసనాలు, అలవాట్లపై, ఆకర్షితులై జీవితాలు నాశనం చేసుకోకూడదని విద్యార్థి దశ నుండే మన ఆలోచనలు ఉన్నత స్థాయిలో ఉండాలని అలాంటి ఆలోచన వల్లే మనం జీవితంలో



అనుకున్నా స్థాయిలో రాణించగలుగుతామని అన్నారు. ప్రస్తుత ఆధునిక సాంకేతిక యుగంలో యువత పోటీ తత్వంతో ఉండాలని నేటి యువత పైన దేశ అభివృద్ధి ఆధారపడి వుంటుంది అని అన్నారు. యువత విద్యార్థులు మాదకద్రవ్యాలకు పూర్తిస్థాయిలో దూరంగా ఉండాలని వాటికి బానిస కావడం ద్వారా అనుకోకుండా నేరాలు చేసే అవకాశం ఉంది అని అన్నారు. ఏదైనా క్రైం చేసినట్లయితే ఎలాంటి ఉద్యోగం కూడా రాదని నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రాఫిక్ సబ్ స్టాన్స్ యాక్ట్ ప్రకారం శిక్షార్హులు అవుతారని అన్నారు. డ్రగ్స్, మత్తు పదార్థాలు, గంజాయి గురించి న సమాచారం తెలిస్తే స్థానిక పోలీసులకు గాని, డయల్ -100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని అన్నారు. జిల్లాలో డ్రగ్స్ రహిత వాతావరణ నెలకొల్పేందుకు ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందిని డ్రగ్స్, గంజాయి రహిత జిల్లాలుగా మార్చడం జరుగుతుందని అన్నారు. అనంతరం తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో ఆధ్వర్యంలో ముద్రించిన ప్రచారం పోస్టర్లను ఆవిష్కరించారు. అవగాహనా సమావేశం అనంతరం, డ్రగ్స్, మత్తు పదార్థాలకు ఆకర్షితులవుతున్న యువతను జాగృతం చేయడానికి గాను రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన షార్ట్ ఫిల్మ్ ను ఎస్పీ విద్యార్థులతో కలిసి తిలకించారు. ఈ యొక్క కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల ఇంచార్జీ ప్రిన్సిపాల్ సైదా నాయక్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ కార్యదర్శి మంచాల కృష్ణ, సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్, కార్యక్రమ కో ఆర్డినేటర్, కళాశాల ఎన్ సీసీ లెఫ్టినెంట్ అధికారి, డీ-అడిక్ట్ ట్రైనర్ పర్లపల్లి రాజు, సిసిఎస్ సి.ఐ శ్రీనివాస్, రూరల్ సి.ఐ కృష్ణారెడ్డి, రూరల్ ఎస్సై సదాకర్, కళాశాల ఎన్ ఎస్ ఎస్ అధికారి ఎల్లాగౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# దాడికి పాల్పడిన మామ బామ్మర్ది లపై కేసు నమోదు

సూర్య చందుర్తి

చందుర్తి మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన నాగుల రాజు పై దాడికి పాల్పడిన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై అంజయ్య తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం రాజు తన భార్యతో బుధవారం రాత్రి పశువులకు దాన పెట్టడం విషయం లో గొడవ పడడంతో, భార్య తన కుమారుని తీసుకొని తల్లి గారి ఊరైన సనుగులకు వెళ్ళిందిఅని దీంతో రాజు సనుగుల గ్రామంలోని తన భార్య వద్దకు వెళ్లగా అతని మామ బూర్ల మల్లయ్య, బామ్మర్ది బూర్ల పవన్ లు రాజు ను కర్రతో చితక బాదడంతో తలకు, చేతికి గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం 108 అంబులెన్సులో వేములవాడలోనిఓ ప్రయివేట్ ఆస్పత్రికి తరలించారు. ఈఘటనపై బాధి తుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాజు అయినా మల్లయ్య బామ్మర్ది పవన్ ల పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# పోలీసు అధికారులు మానసిక పరిపక్వత పెంచుకోవాలి

## - జిల్లా ఎస్పీ మహేష్ బిగితే

## - రాష్ట్రంలోనే తొలిసారిగా జిల్లా పోలీస్ అధికారులకు మానసిక ఆరోగ్య అవగాహన సదస్సు

## - పోలీసు సిబ్బంది సంక్షేమమే తెలంగాణ పోలీసు శాఖ లక్ష్యం

సూర్య రాజన్న సిరిసిల్ల



నిరంతరం విధులలో నిమగ్నమయ్యే పోలీసులు మానసిక పరిపక్వత పెంపొందించుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ పి గీతే పిలుపునిచ్చారు. రాష్ట్ర డిజిపి జితేందర్ ఆదేశాల మేరకు రాష్ట్రంలోనే తొలిసారి రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ అధికారులకు గురువారం మానసిక ఆరోగ్య అవగాహన శిబిరాన్ని నిర్వహించారు జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగిన ఈ అవగాహన శిబిరానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ మహేష్ బీ గీత మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో కీలకమైన సివిల్ , ఆర్మ్డ్ పోలీస్ సిబ్బంది సంక్షేమానికి తెలంగాణ పోలీస్ శాఖ కట్టుబడి ఉందన్నారు.పోలీస్ సిబ్బందికి శాఖపరమైన, వ్యక్తిగత సమస్యలు వుంటే ఉన్నతాధికారుల దృష్టి కి తీసుకురావాలని,ఆయా సమస్యల పరిష్కరనికి కృషి చేయడం జరుగుతుందన్నారు.వ్యక్తిగత సమస్యలకు గురై ఒంటరిగా ఉన్నామనే భావన నుండి బయటకు రావాలని, మీ భద్రత,ఆరోగ్యం పోలీసు శాఖ ముఖ్యమైనవి అని సిబ్బందికి భరోసా కల్పించారు.ఆయా పోలీస్ స్టేషన్ అధికారులు ప్రతి నెల సిబ్బందితో సవేశాలు నిర్వహించి వారి సమస్యలు, ఇబ్బందులు అడిగి తెలుసుకోవాలన్నారు.తాత్కాలిక ఆనందాల కోసం ప్రాణాలను,కుటుంబ సభ్యులను ప్రమాదంలో పెట్టవద్దని,అధికారులు, సిబ్బంది విరామ సమయంలో కుటుంబ సభ్యులతో గడపాలని సూచించారు.జిల్లా పోలీస్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రఖ్యాత మానసిక నిపుణులు,రాష్ట్ర ఆత్మహత్యల నివారణ సంస్థ సభ్యులు డాక్టర్ అశోక్ కుమార్ తో పాటు అతని టీం సభ్యులు పోలీసు అధికారులు,సిబ్బంది ఎదుర్కొంటున్న వివిధ మానసిక ఒత్తిడులపై సమగ్ర అవగాహన కల్పించారు. నిరంతర ఒత్తిడిలో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందికి ఎలాంటి మానసిక సమస్యలు ఎదురవ ుతాయో, వాటిని ఎలా గుర్తించాలి, ఎలా పరిష్కరించుకోవాలనే విషయాలను వివరించారు. ఒత్తిడి నిర్వహణ,మానసిక స్థైర్యం,ఆత్మవిశ్వాసం పెంపు, కుటుంబ వ్యక్తిగత జీవితానికి సమతుల్యత ,ఫైనాన్షియల్ మేనేజ్మెంట్ వంటి పలు అంశాల పై అవగాహన కల్పించడంతోపాటు పలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య,ఆత్మహత్యలు నివారణ సంస్థ చైర్మన్ డాక్టర్ అశోక్, సభ్యులు రామకృష్ణ ,సైకాలజిస్ట్ లు శైలజ,రామోజీరావు, బోడా అరుణ,సి.ఐ మొగిలి, మధుకర్, ఆర్.ఐ లు రమేష్, మధుకర్, యాదగిరి, ఎస్.ఐ లు రమాకాంత్, రామ్మోహన్, ప్రశాంత్ రెడ్డి, శ్రీకాంత్, ఆర్.ఎస్.ఐ లు శ్రవణ్, సాయి కిరణ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రోత్సాహంతో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై కేసు

### - సభను అడ్డుకోవడానికి కుటిల ప్రయత్నాలు - బిఆర్ఎస్

**సూర్య, హుజురాబాద్**



ఈనెల 27న ఎల్కతుర్తి లో జరిగే బిఆర్ఎస్ రజితోత్సవ సభకు అడ్డంకులు కల్పించేందుకే కాంగ్రెస్ నాయకుల ప్రోత్సాహంతో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై అక్రమ కేసు పెట్టించారని బిఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. గురువారం హుజురాబాద్ కేసి క్యాంపులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు మార్కెట్ మాజీ చైర్మన్ పోల్నేని సత్యనారాయణ రావు, తక్కలపల్లి సత్యనారాయణ రావు, కొలిపాక శ్రీనివాస్, గందె శ్రీనివాస్, ఇరుమళ్ళ సురేందర్ రెడ్డి, ముక్క రమేష్‌లు మాట్లాడుతూ మొదటి నుండి కాంగ్రెస్ ప్రభుత్వ నాయకులు ఎల్కతుర్తి సభకు ఎన్నో రకాలుగా అడ్డంకులు సృష్టించారని, ఎమ్మెల్యేలు నాగరాజు, కడియం శ్రీహరిలు రైతుల పేరుతో ఆరోపణలు చేశారని, అవన్నీ వీగిపోవడంతో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై అబద్ధపు కేసు వ్యాపారి భార్యతో పెట్టించారని అన్నారు. గ్రామ ప్రజలకు దేవాలయం కాపరి నిమిత్తం రూ. 25 లక్షలు ఇస్తామని చెప్పిన మనోజ్ రెడ్డి మిగతా డబ్బులు ఇవ్వకపోవడంతో గ్రామస్తులు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి చెప్పడం వల్లనే వారి ముందే మనోజ్ రెడ్డికి ఫోన్ చేసి అడిగారని అన్నారు. దీనిని ఆసరాగా చేసుకుని కాంగ్రెస్ నాయకులు మనోజ్ రెడ్డి భార్యతో తప్పుడు కేసు పెట్టించారని అన్నారు. మనోజ్ రెడ్డి పై ఇప్పటి వరకు వందలాది కేసులు ఉన్నాయని, ఒక భూమి ఎక్కువ మందికి రిజిస్ట్రేషన్ చేసిన కేసులో అతడు జైలుకు కూడా వెళ్లాడని అన్నారు. రెండున్నర ఎకరాలలో క్వారీ అనుమతి తీసుకొని తర్వాత కాలంలో పక్కనున్న వాటిని మెల్లమెల్లగా ఆక్రమించుకొని దౌర్జన్యంగా గ్రానైట్ వ్యాపారం చేస్తున్న మనోజ్ రెడ్డి ఆ ప్రాంత కాంగ్రెస్ బిజెపి, టిఆర్ఎస్ నాయకులపై అనేక కేసులు పెట్టించిన విషయం ఈ ప్రాంత వాసులకు తెలుసని అన్నారు. మనోజ్ రెడ్డి క్వారీ వల్ల పరిసర ప్రాంత రైతులపై రాళ్లు పడుతున్నాయని, రైతులు మొత్తుకున్న మనోజ్ రెడ్డి వినిపించుకోలేదని, తమ ప్రాణాలు కాపాడుకోవడానికి గుండేడు పరిసర గ్రామాల రైతులు తలలకు హెల్మెట్ పెట్టుకుని వ్యవసాయం చేసే వారని, ఇది గతంలోని హెల్మెట్ వ్యవసాయం పేరుతో పలు పత్రికల్లో వచ్చిందని వారు గుర్తు చేశారు. అక్రమ క్వారీ వ్యాపారం చేస్తూ రైతులను ఇబ్బంది పెడుతూ తాను మాత్రం డబ్బులు సంపాదిస్తున్న మనోజ్ రెడ్డి తన వ్యాపార లబ్ధి కోసం, కాంగ్రెస్ నాయకుల మెప్పు పొందడం కోసం ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై తప్పుడు కేసు పెట్టించి తద్వారా కాంగ్రెస్ నాయకుల మెప్పు పొందాలని, లబ్ది పొందాలని భావించాడని అన్నారు. తప్పుడు కేసు పై ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించగా ఈనెల 28 వరకు ఎలాంటి అరెస్టులు చేయరాదని, కోర్టు ఆదేశాలు ఇచ్చిందని అన్నారు. సభ సందర్భంగా కేసులు పెడితే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి జన సమీకరణపై దృష్టి పెట్టరని, మిగతావారు భయపడతారని భావించి ఇలాంటి కేసు కాంగ్రెస్ నాయకుల ప్రోత్బలంతోనే పెట్టారని అన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి కేసులు కొత్త కావని, సభ సక్సెస్ చేయడానికి మరింత పట్టుదలతో కౌశిక్ రెడ్డి పని చేస్తున్నాడని అన్నారు. హుజురాబాద్ నియోజక వర్గం నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు, రైతులు ఎల్కతుర్తి సభకు తరలి వెళ్తారని, కాంగ్రెస్ నాయకుల ఆశలు అడియాశలు అవుతాయని వారన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు బంజారా సదానందం గౌడ్, రమేష్, మక్కపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రదాడులను తీవ్రంగా ఖండిస్తున్నాం

**సూర్య కరీంనగర్ టౌన్**

పాకిస్థాన్ ఉగ్రదాడులను తీవ్రంగా ఖండిస్తున్నాం. భారత్‌పై కయ్యానికి కాలుదువుతున్న పాకిస్తానుకు తగిన గుణపాఠం చెప్పవలసిన సమయం ఆసన్నమైంది అని టీడీపీ నాయకులు కళ్యాడపు ఆగయ్య అన్నారు. జమ్మూ కశ్మీర్ లోని పహాల్గాంలో భారత పర్యాటకులపై పాకిస్తాను ఉగ్రవాదులు విచక్షణ రహితంగా కాల్పులు జరిపి 26.మందిని కాల్చిచంపడం అనాగరిక చర్య ఈచర్యను తీవ్రంగా ఖండిస్తున్నాం అని అన్నారు.మరణించిన వారి ఆత్మలకు శాంతి కలగాలని కోరుకొంటిన్నాము వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నాము.కాల్పులకు ఒడి గట్టిన పాక్ ఉగ్రవాదులను వెంటనే గుర్తించి తగినవిధంగా చర్యలను తీసుకొనుటకు కార్యచరణను ముమ్మరం చేయాలని భారత ప్రభుత్వాన్ని కోరుకోతున్నాము. ఈ ఘటనను కళ్యాడపు ఆగయ్య, సందబోయిన రాజేశం, రొడ్డ శ్రీనివాస్, ఎర్రోజు హయగ్రీవ చారి,వెల్మల లక్ష్మణ్ రావు,ఎలి మిల్ల కిషన్, ఇట్ట మల్లేశం, గూడ లక్ష్మణ్ ఖండించారు.

## దేశాన్ని విచిన్నం చేసేందుకే ఉగ్రదాడి

**- పహాల్గాం మృతులకు సంతాపం**

**- బిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, యువ న్యాయవాది జక్కనపల్లి గణేష్**

**సూర్య కరీంనగర్ టౌన్**



దేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకే పాకిస్తాన్ ఇస్లాం మత చాందసవాద ఉగ్రవాదులు మరణ హెూమం సృష్టించారని బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ (బిఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు, యువ న్యాయవాది జక్కనపల్లి గణేష్ అన్నారు. జమ్ము కాశ్మీర్ లోని అనంతనాగ్ జిల్లాలో పహల్గాం ప్రాంతంలోని బైసరీస్ వ్యాలీలో పాకిస్తాన్ ప్రేరేపిత ఇస్లాం మత చాందస ఉగ్రవాదులు భారత యాత్రికుల పైన జరిపిన మారణ హెూమాన్ని ఒక ప్రకటనలో ఖండించారు. మతం పేరుతో మారణ హెూమం సృష్టించాలనుకోవడం మూర్ఖత్వమని, ఉగ్రవాద అరాచకాలకు మతం ప్రామాణికమైందని అన్నారు. ఉగ్రవాదులు తమ ఉనికిని చాటుకోవడానికి కాశ్మీర్ లో రక్తపాతం సృష్టించి భారతదేశంను అస్థిరపరిచేందుకు చేసిన ప్రయత్నం సఫలం కాదన్నారు. ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపాన్ని, గాయపడిన వారికి సానుభూతిని తెలియజేస్తున్నామన్నారు. కుల, మత, ప్రాంత భేదాలు లేకుండా సోదర భావంతో కలిసిమెలిసి జీవిస్తున్న మన భారతదేశంలో మతం పేరుతో ఉగ్ర మూకలు మారణ హెూమం సృష్టించాలనుకోవడం అవివేకమన్నారు.

## ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన వారికి నివాళులు

**సూర్య, హుజురాబాద్**



కాశ్మీర్ లోని పహల్గంలో ఉగ్రవాదుల దాడిలో భారతీయులు మృతి చెందడం పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ గురువారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో వాకర్స్ మౌనం పాటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉగ్రవాదులు సామాన్య పౌరులపై దాడులు చేసి దేశాన్ని బెదిరించాలని చూస్తున్నారని అన్నారు. సామాన్య పౌరులపై దాడులు చేయడం పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులకు సమంజసం కాదని అన్నారు. ప్రభుత్వం అలాంటి ఉగ్రవాదుల చర్యలను దీటుగా తిప్పికొట్టి ప్రజల్లో మరింత ధైర్యాన్ని నింపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ వెంకట్ రెడ్డి, వాకర్స్ మాజీ అధ్యక్షుడు రమేష్, రావుల వేణు, కొలిపాక శ్రీనివాస్, ప్రతాప రమేష్, రవీందర్ గౌడ్, భూసార శంకర్, చందుపట్ల సదానందం, రమేష్, అప్సర్, జెకే ప్రభాకర్, కొమురవెల్లి విజయ్ చారి, దశరథం, రామగిరి అంకూస్, వెంకట్రాజం, శ్రీనివాస్ రెడ్డి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా జడ్జిని కలిసిన బార్ అసోసియేషన్

**సూర్య, హుజురాబాద్**



జిల్లా జడ్జిగా నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన ఎస్. శివ కుమార్‌ని బుధవారం హుజురాబాద్ బార్ అసోసియేషన్, న్యాయవాదులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హుజురాబాద్ అసోసియేషన్ అధ్యక్షులు యతిపతి అరుణ్ కుమార్ మాట్లాడుతూ హుజురాబాద్ న్యాయస్థానాన్ని సందర్శించాలని, హుజురాబాద్ కోర్టులో ఉన్నటువంటి వివిధ సమస్యలను పరిష్కరించాలని, జిల్లా అదనపు కోర్టును ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రమేష్, ఉపాధ్యక్షులు నూతల శ్రీనివాస్, ఉప ప్రధాన కార్యదర్శి పిట్టల రాజేష్, లైబ్రరీ సెక్రెటరీ చౌడమల్ల భాను కిరణ్, మాజీ అధ్యక్షులు అందే వెంకటేశ్వర రావు, నల్ల భూమి రెడ్డి, న్యాయవాదులు కంకణాల అమరేందర్ రెడ్డి, వంశీ, హరిహరన్ పాల్గొన్నారు.

## శతచండీ మహాయాగం

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ నగునూర్‌లోని శ్రీ దుర్గా భవానీ ఆలయ అష్టమ వార్షికోత్సవం. శతచండీ మహాయాగం ఈనెల 28 నుండి మే 2వ తేదీ వరకు జరుగుతాయని ఆలయ వ్యవస్థాపక చైర్మెన్ వంగళ లక్ష్మన్ తెలిపారు. ఆలయ ధర్మాధికారి పురాణం మహేశ్వర శర్మ ప్రత్యేక్ష పర్యవేక్షణలో 28 సోమవారం ఉదయం 8గంటలకు గోపూజ, గురువందనం, గణేష్‌పూజ, పుణ్యాహవాచనం, ఋత్విగ్వరణం, యాగశాల ప్రవేశం, గణేశ సహస్రమోదక హవనం 29న ఉదయం 8గంటల నుండి చండీపారాయణం, శ్రీ సూక్త, సౌర యాగములు, 30న ఆలయ అష్టమ వారికోత్సవం సందర్భంగా ఉదయం 7గంటలకు అమ్మవారికి అభిషేకం, జగత్ప్రసూతికాలంకార దర్శనం (అమ్మవారికి పసుపుతో అలంకరణ) మధ్యాహ్నం 12గంటలకు శతచండీ పూర్ణాహుతి, అమ్మవారికి విశేష హారతులు, మే 1న ఉదయం 8 గంటల నుండి సుందరేశుల స్వామికి ౹శతరుద్రాభిషేకం, రాత్రి 8గంటలకు దుర్గాభవానీ సుందరేశ్వరుల ఎదురుకోలు, 2న జగద్గురు శంకరాచార్య జయంతి పురస్కరించుకుని ఉదయం 8గంటలకు శంకరులకు విశేష అభిషేకం, విశేష హారతి, ఉదయం 11 గంటలకు దుర్గాభవానీ సుందరేశుల కళ్యాణం జరుగుతుందని ఆయన తెలిపారు. భక్తులు ఈ కార్యక్రమాల్లో పాల్గోని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

## పీసీసీ జగిత్యాల జిల్లా పరిశీలకులుగా వైద్యుల అంజన్ కుమార్

**సూర్య కరీంనగర్**



పీసీసీ జిల్లా పరిశీలకులను ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్,పీసీసీ ఆధ్యక్షుడు మహేష్ కుమార్ బుధవారం ప్రకటించారు.పీసీసీ సెక్రటరీ వైద్యుల అంజన్ కుమార్ ను జగిత్యాల జిల్లా పరిశీలకులుగా నియమించారు. రానున్న సంస్థాగత ఎన్నికలను గ్రామం కాంగ్రెస్,మండల్ కాంగ్రెస్, బ్లక్ కాంగ్రెస్, జిల్లా కాంగ్రెస్, పరిశీలించేందుకు ఈ నియామకాలు చేపట్టమని పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు.

## వీడ్కోలు సమావేశం

**సూర్య కరీంనగర్ టౌన్**



ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల అటానమస్‌లో కామర్స్ విభాగం వారి డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వరలక్ష్మి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళలు అన్ని రంగాలలో తమదైన ముద్ర వేసున్నారని, ముఖ్యంగా ఇటీవల ప్రకటించిన సివిల్స్ ఫలితాలలో మహిళలు ప్రథమ స్థానంలో నిలిచారని, మహిళలు ఈనాటి సమాజంలో అన్ని రంగాలలో ముందుండి విజయకేతనం ఎగురవేస్తున్నారని ఆమె ఈ సందర్భంగా విద్యార్థినిలకు హితబోధ చేశారు.ఈ కార్యక్రమంలో కమర్స్ విభాగ అధ్యక్షులు రాజి రెడ్డి మాట్లాడుతూ సమయాన్ని వృధా చేసుకోకుండా బంగారు భవిష్యత్తు బాటలు వేసుకోవాలని ఉన్నత చదువులకు సమయాన్ని, ప్రణాళికతో ముందుకు వెళ్లాలని, ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలోం డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థులు, రెండో సంవత్సరం విద్యార్థులు విద్యార్థుల్ను చివరి సంవత్సరం విద్యార్థులకు తెలుగు ఆటలు పాటల, ఆనందోత్సవాలతో వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ రజనీ దేవి, ఐక్య సి కోఆర్డినేటర్ కల్పన, విద్యార్థినులు పాల్గొన్నారు.

## వనజీవి రామయ్య జ్ఞాపకార్థం మొక్క నాకిన కుమ్మర సంఘం నాయకులు

**సూర్య కరీంనగర్ టౌన్**




కుమ్మర కుల జాతి రత్నం కీ.శే. పద్మశ్రీ వనజీవి రామయ్య దశదిన ఖర్మ సందర్భంగా రామయ్య ఆశయమైన వృక్షో రక్షతిః రక్షితః అన్న నినాదాన్ని స్ఫూర్తిగా తీసుకొని తెలంగాణ కుమ్మర సంఘం 880/2014 రాష్ట్ర శాఖ కోశాధికారి నమిలకొండ ప్రభాకర్ తమ ఇంటి ఆవరణలో మొక్కను నాటి జీవ కోటికి ప్రాణవాయువు ప్రదాతగా నిలిచే చెట్లను పెంచడం ద్వారా పచ్చదనాన్ని పర్యావరణాన్ని పరిరక్షించే సామాజిక యజ్ఞములో సమాజం సంపూర్ణ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# పగిలిన ఎన్టీపీసీ యాష్ పాండ్ పైప్ లైన్

## - ఇండ్లలోకి చేరిన బూడిద నీరు - ప్రజలు భయపడాల్సిన అవసరం లేదు
## - నేనున్నానంటూ భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**సూర్య-గోదావరిఖని**



ఇక్కడి ఎన్టీపీసీకి చెందిన బూడిద పైప్ లైన్ రామగుండం పట్టణం లోని అక్బర్ నగర్ వద్ద గురువారం రాత్రి పగిలిపోయి బూడిద నీరు ఒక్కసారిగా ఇళ్లలోకి ప్రవేశించడంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. వివరాల్లోకి వెళితే కుందనపల్లి గ్రామ శివారులో ఉన్న యాష్ పాండ్ కు ఎన్టీపీసీ కి చెందిన బూడిద నీరు అత్యధిక వేడితో పైప్ లైన్ ద్వారా వెళ్లడం జరుగుతుంది. వాస్తవంగా ఈ పైప్ లైన్‌కు సమీపంలో ఎటువంటి నివాస గృహాలు ఉండకూడదనే కచ్చితంగా నిబంధనలు ఉన్నప్పటికీ అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోవడంలో విఫలం అయ్యారనే చెప్పుకోవచ్చు. గతంలో కూడా ఇటువంటి ఘటనలు జరిగినప్పటికీ ఆ సమయంలో మాత్రమే హడావుడి చేసే అధికారులు ఆ తర్వాత ఆ విషయాన్ని మర్చిపోవడం పరిపాటిగా వస్తోంది. అసలు విషయానికి వస్తే గురువారం సాయంత్రం 6 గంటల సమయం నుంచే చిన్నచిన్నగా పైప్ లైన్ లీకేజీ కావడం జరిగిందని, ఆ తర్వాత ఒక్కసారిగా అధిక ప్రెషర్‌తో బూడిద నీరు అక్బర్ నగర్ ప్రాంతంలోని పలు ఇండ్లలోకి రావడంతో ప్రజలు ఒక్కసారిగా బయటికి పరుగులు తీశారు. వాస్తవంగా ఈ బూడిద నీరు మనిషి శరీరంపై పడితే ఆ ప్రాంతం పూర్తిగా కాలిపోవడమే కాకుండా, ఎముకలు కూడా మిగిలే పరిస్థితి ఉండదు. అటువంటి భయానక పరిస్థితి కలిగించేటువంటి బూడిద నీరు ఒక్కసారిగా ఇండ్ల లోకి ఎగిసి పడటంతో ప్రజలు బతుకు జీవుడా అంటూ కాలం వెల్లదీశారు. ఈ ప్రమాదంలో సుమారు నాలుగు ఇండ్లలోకి బూడిద నీరు పూర్తిగా చేరడంతో అవి ఏమాత్రం కూడా పనికి రాకుండా పోయాయని, మరో 20 ఇండ్లలో మీటర్ నుంచి రెండు మీటర్ల వరకు బూడిద పేరుకుపోయినట్లు స్థానికులు చెబుతున్నారు. ఈ బూడిద నీరు రోడ్లపైకి కూడా వచ్చి చేరడంతో ఆ ప్రాంతంలో నడిచేందుకు వీలు లేకుండా పోయింది. శుక్రవారం ఎన్టీపీసీకి చెందిన అధికారులు అక్బర్ నగర్ ప్రాంతంలో పర్యటించి పరిస్థితిని సమీక్షించి వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. విషయం తెలుసుకున్న రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ ఎన్టీపీసీ బూడిద పైప్ లైన్ విషయంలో ప్రజలు భయాందోళన చెందాల్సిన అవసరం లేదని, సంబంధిత అధికారులతో బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు ఆయన తెలిపారు.

## 139వ మే డే స్ఫూర్తితో నాలుగు లేబర్ కోడ్ల రద్దుకై పోరాడుదాం

**సూర్య, సెంటినరీ కాలనీ**




ఆర్జీ-3 డివిజన్ సివిల్ డిపార్ట్మెంట్, నర్సరీ సెక్షన్లలో ఐఎఫ్ టీయూ ఆధ్వర్యంలో 139వ మే-డే పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ సర్కార్ సామ్రాజ్యవాదం బహుళజాతి కంపెనీలకు దాసోహం అంటూ అనేక సంవత్సరాలుగా కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 రకాల కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా మార్చివేసి చట్టం తీసుకువచ్చిందనీ, అలాగే ఎంతో మంది కార్మికులు అమరత్వం పొంది సాధించుకున్న కార్మిక వర్గ హక్కులను కాలరాశి వేయడం జరుగుతున్నదనీ, దీనికి తోడు హిందూత్వం పేరుతో దేశంలో మైనార్టీలపై దళితులపై ఆదివాసుల పై దాడులు చేస్తూ హత్యలు చేస్తూ దేశాన్ని భయాందోళన గురి చేయడం జరుగుతుందన్నారు. అలాగే రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం, బిజెపి తీసుకు వస్తున్న కార్మిక వ్యతిరేక చట్టాలను, రైతు వ్యతిరేక చట్టాలను తూచా తప్పకుండా అమలు చేస్తూ కార్మిక వ్యతిరేక, రైతు వ్యతిరేక, ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తుందన్నారు. అందుకే చికాగో అమరవీరుల రక్తంతో ఎనిమిది గంటల పని దినాన్ని సాధించుకున్న కార్మిక వర్గం వారి త్యాగాలతో సాధించుకున్న హక్కులను కాపాడుకొనుటకు, కార్మిక కర్షక ఐక్యతతో బలమైన కార్మిక ఉద్యమాలు నిర్మించాలని కార్మిక వర్గానికి పిలుపునివ్వడం జరిగింది. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సదయ్య, రమేష్, రాంబాబు, వెంకన్న, శ్రీను, రమేష్, రాజన్న,లక్ష్మి, రాణి, పద్మ,తార, కోమల, భాగ్య పాల్గొన్నారు.

## పుట్ట మధు పరామర్శ

**సూర్యమంథని రూరల్**



మంథని మండలం పుట్టపాక గ్రామానికి చెందిన దుర్కి లక్ష్మయ్య ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో గురువారం బిఆర్ఎస్ మాజీ శాసన సభ్యులు పుట్ట మధుకర్ పాల్గొని వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఆయన వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.


## శరీర దాత జిగురు ఓదెలు సంస్మరణ సభ

**సూర్య ఓదెలు**

శరీర దాత జీగురు ఓదెలు సంస్మరణ సభను నిర్వహించిన కుటుంబ సభ్యులు సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు. అభినందనలు తెలిపిన పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు,కవులు నలిమెల భాస్కర్, అన్నవరం దేవేందర్,బుర్ర తిరుపతి.ఈరోజు శరీర దాత జీగురు ఓదెలు సంస్మరణ సభను పెద్దపల్లి జిల్లా, ఓదెల మండలం,కొలనూరు గ్రామంలోని వారి స్వగృహంలో సదాశయ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ సుల్తానాబాద్, కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వచ్చిన బంధు మిత్రులకు నేత్ర అవయవ శరీర దానాలపై సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి అవగాహన కల్పించడం జరిగింది. శరీర దాత జీగురు ఓదెలు జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు ఫ్రీజర్ బాక్స్ తేగా ముఖ్య అతిథిగా హాజరైన దానిని ఆవిష్కరించి కొలనూరు గ్రామ పంచాయతీ కార్యదర్శికి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కీ.శే.జీగురు ఓదెలు శరీర దాన ఆశయాన్ని నెరవేర్చిన భార్య కనకలక్ష్మి,కుమారులు కోడండ్లు నాగయ్య మాలతి,అయిలయ్య అరుణ, రవీందర్ కళ్యాణి, రాంచందర్ కుమారి,అల్లుడు కుమార్తె లక్ష్మీ, రమేష్, మనుమలు, మనుమరాండ్ల కు అభినందనలు తెలిపారు. అతిథులుగా వచ్చిన కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత నలిమెల భాస్కర్, కవులు అన్నవరం దేవేందర్,బుర్ర తిరుపతి,మాజీ జెటడ్ పిటిసి గంట రాములు, శరీర దాతకు నివాళులు అర్పించి కుటుంబానికి అభినందనలు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ ఓదెల మండలం అధ్యక్షులు డాక్టర్ వేణు,కార్యదర్శి మల్లేశం పాల్గొన్నారు.

## ఆర్థో డాక్టర్‌ను సన్మానించిన ఏఐటియుసి నాయకులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



గోదావరిఖని సింగరేణి ఏరియా హాస్పిటల్ లో ఆర్జీ-3 ఏరియా కి చెందిన సింగరేణి ఉద్యోగి భార్య మోకాళ్ళ నొప్పులతో బాధపడుతూ, నడవలేని స్థితిలో ఉన్న ఆమెను సింగరేణి ఏరియా హాస్పిటల్ ఆర్థో సర్జన్ డాక్టర్ విక్రమ్ పరిశీలించి ఆమెకు రెండు మోకాళ్లకు విజయవంతం గా మార్పు సర్జరీ చేసింది. ఆమె పూర్తి ఆరోగ్యంగా ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి వైవిరావు గోదావరిఖని ఏరియా హాస్పిటల్ లో డాక్టర్ విక్రమ్ ని పూల బోకే అందించి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏరియా హాస్పిటల్ ఏసీఎంవో డాక్టర్ అంబికతో పాటు ఏఐటియుసి ఆర్జీ-1 బ్రాంచ్ కార్యదర్శి ఆరెల్లి పోషం, ఆర్జీ-3 బ్రాంచ్ కార్యదర్శి ఎం.ఆర్.సి.రెడ్డి, ఆర్జీ-3 ఉపాధ్యక్షులు కందికట్ల సమ్మయ్య, ఆర్జీ-1 బ్రాంచ్ ఉపాధ్యక్షులు మాదన మహేష్, ఆర్జీ-1 సోషల్ మీడియా ఇంచార్జి చంద తిరుపతి, అడ్రియాల ఫిట్ కార్యదర్శి గంగాధర్, ఓసీపీ-2 ఫిట్ కార్యదర్శి వెంకట స్వామి తదితరులు పాల్గొన్నారు.

## నల్ల హర్షితను అభినందించిన పెద్దపల్లి ఆర్డీవో

**సూర్య, సెంటినరీ కాలనీ**





తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ గర్ల్స్ జూనియర్ కాలేజ్,(మంథని) లో సీనియర్ ఇంటర్మీడియట్ బైపిసి విద్యార్థిని నల్ల హర్షిత ఇంటర్మీడియట్ (బైపిసి)లో 991 మార్కులు పొందడం పట్ల కరీంనగర్‌లో నీట్ పరీక్షకు కోచింగ్ తీసుకుంటున్న హర్షితను కలిసిన పెద్దపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి బొద్దుల గంగయ్య అభినందనలు తెలియజేశారు. కాటన్ శాలువా కప్పి, పూల బోకే అందించి, స్వీట్ తినిపించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఇదే పట్టుదలతో నీట్ పరీక్షలో మంచి ర్యాంకు సాధించి డాక్టర్ అవ్వాలని దీవించారు.

## కష్టపడి పనిచేసి ఉన్నతస్థాయికి ఎదుగాలి

**- జీఎం దేవేందర్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



కష్టపడి పనిచేసి ఉన్నత స్థాయికి ఎదగాలని మందమర్రి ఏరియా జీఎం దేవేందర్ అన్నారు. మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మెడికల్ ఇన్వాలిడేషన్ డిపెండెంట్ ఒక్కరికి జనరల్ మేనేజర్ జి.దేవేందర్ చేతుల మీదుగా కారుణ్య నియామక పత్రాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి. దేవేందర్ మాట్లాడుతూ మందమర్రి ఏరియాలో ఇప్పటివరకు కారుణ్య నియామకాల ద్వారా 1973 మందికి ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఇతర పరిశ్రమలతో పోలిస్తే సింగరేణిలో పని స్థలాలు సమయాలు భిన్నంగా ఉంటాయని విధులకు గైర్హాజరు అయితే ఉద్యోగ భద్రతకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందని కావున కష్టించి పని చేసి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, ఏఐటీయూసీ జి.ఎం స్ట్రక్చర్ కమిటీ మెంబర్ సి.వి రమణ, అధికారుల సంఘం అధ్యక్షుడు కే.రవి పాల్గొన్నారు.

## గురువారం సంతలో మజ్జిగ పంపిణీ

**సూర్య యైటింక్లైన్ కాలనీ**



8 ఇంక్లైన్ కాలనీలో సత్యసాయి బాబా ఆరాధన దినోత్సవంలో భాగంగా గురువారం స్థానిక సంతలో ఆర్యవైశ్య మహాసభ కాలనీ ఆధ్వర్యంలో కూరగాయలు విక్రయించే వ్యాపారస్తులకు కూరగాయలు కొనుగోలు చేసే కస్టమర్లకు వేసవి తాపాన్ని దృష్టిలో ఉంచుకొని మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది మజ్జిగ దాతగా బంగారి సరిత శివ దంపతులు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు అనంతుల రాజు, హేమలత మంజుల పైడ సతీష్ సంకిస సతీష్ కుమార్ సత్యసాయి సేవా సమితి సభ్యులు అత్తులూరి సుబ్బారావు ఇందిరాకుమారి మల్లయ్య లక్ష్మీనారాయణ కిష్టయ్య అభిరాము మంజుల వజ్రమ్మ రజిత తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్క అధికారికి పదవి విరమణ అనివార్యం

**సూర్య, సెంటినరీ కాలనీ**




ప్రతి ఒక్క అధికారికి పదవి విరమణ అనివార్యం అని జీఎం జి. దేవేందర్ అన్నారు. మందమరి ఏరియాను జి.ఎం (మెటీరియల్ ప్రొక్యూర్మెంట్) కార్పొరేట్ మల్లెల సుబ్బారావు సందర్శించారు. ఈ సందర్భంగా మందమరి ఏరియా జి.ఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిఎం జి. దేవేందర్ ఏర్పాటు చేసిన సమావేశంలో జి.ఎం (మెటీరియల్ ప్రొక్యూర్మెంట్) కార్పొరేట్ మల్లెల సుబ్బారావు ఈ నెల 30వ తేదీన పదవీ విరమణ పొందబోతున్న సందర్భంగా మందమరి ఏరియా జనరల్ మేనేజర్ జి. దేవేందర్,జి.ఎం ఆఫీస్ హెచ్ఓడిలు శాలువాతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క అధికారికి పదవి విరమణ అనివార్యం అని అన్నారు. పదవీ విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో సంతోషంగా వారి జీవనం జరగాలని వారు అన్నారు. అదే విధంగా జీఎం సుబ్బారావు కంపెనీకి 42 సంవత్సరాల సుదీర్ఘ సేవలు అందించారని, సింగరేణిలో అన్ని ఏరియాల్లో చాలా అనుభవం కలిగిన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం విజయ్ ప్రసాద్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ రవీందర్, ఐఈడీ డీజీఎం రాజన్న, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాం సుందర్, మందమరి ఏరియా సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లలను చేర్పించండి

## - స్కూల్ కంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు అర్జున్

**సూర్య - కథలాపూర్**

ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లలను చేర్పించాలని గురువారం మండల స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుడు మారంపల్లి అర్జున్ పేర్కొన్నారు. మండలంలోని పోసాని పేట గ్రామంలో ఎం పి యు పి ఎస్ ప్రధానోపాధ్యాయుడు రవి ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుడు మారంపల్లి అర్జున్ ఆధ్వర్యంలో బడి పిల్లల ఇంటి వద్దకు వెళ్ళి తల్లిదండ్రుల ముందు పిల్లలతో చదివించి, ప్రభుత్వ బడులపై ఉన్న అపోహలను



తొలగించారు. నాణ్యమైన విద్యతో పాటు ఉదయం టిఫిన్, మధ్యాహ్న భోజనం, రెండు జతల యూనిఫాం, ఉచిత పుస్తకాలు అందిస్తుందని పేర్కొన్నారు. అంతకుముందు బడి పిల్లలతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు మర్గం రాజేంద్ర ప్రసాద్, నల్ల రాజయ్య, సి ఆర్ పి లు రాజేందర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రతిభ చూపిన విద్యార్థులకు సన్మానం

**సూర్య, హుజురాబాద్**

ఇటీవల ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గురువారం ప్రిన్సిపల్ ఆంజనేయరావు, అధ్యాపక బృందం సన్మానించారు. ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల్లో అత్యధిక మార్కులు సాధించిన కె. అభిరామ్, బి. శ్రావణి, పి. అభిరామ్, ఆర్. వర్షిత, జే. మాధవి, పి. అర్చన, టి. అఖిల, కస్తూరి, సిరి చందన, జార మరియం, ఎం. లక్ష్మణ్, ఎం. రామ్ చరణ్, కె. ఆశిష్ కుమార్, ఆర్. అభినయ్, జి. మణికంఠ, ఏం. జస్వంత్, బి. రమేష్, సిహెచ్. వెంకటేష్, పి. అజయ్, టి. వెంకటేష్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు తులసీదాసు, వాసుదేవరావు, విజేందర్ రెడ్డి, రాజశేఖర్, మల్లారెడ్డి, సురేష్, వెంకటరమణ, మురళి మోహన్, రజిత, శైలజ, సుహాసిని, రేణుక, జ్యోతి, రజనీ, రాజేందర్, రాగమయి, రామరాజు, వనమాల పాల్గొన్నారు.

## ఉగ్రవాదుల దాడుల పట్ల ముస్లింల విచారం

**సూర్య, హుజురాబాద్**

కాశ్మీర్ లోని పహల్గాంలో ఉగ్రవాదులు దాడి చేసి సామాన్య మానవులను చంపడం పట్ల ఉమ్మడి జిల్లాల మస్జిద్ ఈద్గా కబ్రిస్తాన్ మేనేజ్ మెంట్ కమిటీ అధ్యక్షుల అసోసియేషన్ అధ్యక్షులు ఎండి. ముజాహిద్ హుస్సేన్ విచారం వ్యక్తం చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ కాశ్మీర్ లోని ప్రహల్గాంలో పర్యాటకులపై దాడులు చేసిన ఉగ్రవాదులను అంతమొందించాలని, కాశ్మీర్ లోని సైనికుల వేషంలో వచ్చి విచక్షణ రహితముగా పర్యాటకులపై బుల్లెట్లతో దాడులు చేసిన పాకిస్థాన్ ప్రేరేపిత లష్కర్ తోయబ్ ఉగ్రవాదులను అంతం మోదించాలని అన్నారు.

## రాజ్యాంగ విలువలను కాలరాస్తున్న బీజేపీ

### - ఒడితేల ప్రణవ్.

**సూర్య, జమ్మికుంట**

బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని అవహేళన చేస్తూ,రాజ్యాంగ విలువలను కాలరాస్తుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ అన్నారు.బుధవారం జమ్మికుంట మున్సిపల్ పరిధి లోని ఆబాది జమ్మికుంటలో



13,14 వార్డుల్లో జై బాపు,జై భీం,జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర కార్యక్రమాన్ని వీధి,వీధిన నిర్వహించారు.రాజ్యాంగం అంటే దేశ ప్రజాస్వామ్యానికి పునాది అని,అలాంటి రాజ్యాంగాన్ని బీజేపీ ప్రభుత్వం అవమానపరుస్తూ,రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానపరిచారని వెంటనే కేంద్ర హోం మంత్రి అమిత్ షా క్షమాపణ చెప్పి,రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ రిజర్వేషన్ తీర్మానం చేసినట్లు,బీజేపీ పాలిస్తున్న రాష్ట్రాల్లో ఎస్సీ రిజర్వేషన్ తీర్మానం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట మండల నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలుగా తోట స్వప్న

**సూర్య, జమ్మికుంట**

జమ్మికుంట మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలుగా తోట స్వప్న ను నియమించారు హుజురాబాద్ కాంగ్రెస్ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ సూచన మేరకు జమ్మికుంట మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గా తోట స్వప్నను మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కర్ర సత్య ప్రసన్న నియమించారు ఈ సందర్భంగా స్వప్న మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తనపై



నమ్మకంతో జమ్మికుంట మండల అధ్యక్షురాలిగా నియమించినందుకు జిల్లా ఇన్చార్జి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా మంత్రి శ్రీధర్ బాబు డిసిసి అధ్యక్షులు కే సత్యనారాయణ కు కృతజ్ఞతలు తెలిపారు తనపై నమ్మకంతో పదవి ఇచ్చినందుకు తన శక్తి మేరకు కాంగ్రెస్ పార్టీ కొరకు పనిచేస్తానని తెలిపారు

## మంచినీటి కోసం మహిళల నిరసన...

**సూర్య, గంభీరావుపేట**

మండల కేంద్రంలోని 9వ వార్డులో మహిళలు మంచినీటి కోసం గురువారం నిరసన చేపట్టారు. మంచినీటి సమస్యను పరిష్కరించాలని ఖాళీ బిందెలతో ఆందోళన



చేపట్టారు. నెల రోజుల నుండి చుక్కనీరు రావడంలేదని తాము మంచినీటి కోసం ఎన్నో ఇబ్బందులు పడుతున్నామన్నారు. బోర్లలో సరిగా నీరు రావడంలేదని మంచినీటి కోసం నానా ఇబ్బందులు పడాల్సి వస్తుందని అధికారులకు ఎన్నిసార్లు సమస్యను విన్నవించిన పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ నీరు కూడా రావడం లేదన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తాగునీటి సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు కోరారు.

## సామాన్య ప్రజలను బలిగొన్న ఉగ్రవాదులను వెంటనే ఉరి తీయాలి

**సూర్య, కోరుట్ల ప్రతినిధి**

జమ్మూకాశ్మీర్ లోని అనంతనాగ్ జిల్లా పహల్గామ్ సమీపంలోని బైసరన్ లోయలో అమాయక ప్రజలపై కాల్పులు చేపట్టిన ఉగ్రవాదులను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉరి తీయాలని కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముక్కెర చంద్రశేఖర్ అన్నారు.ఉగ్రవాదుల దాడిలో మృతిచెందిన వారికి స్థానిక బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ చౌక్ వద్ద కోరుట్ల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో క్రొవ్వొత్తులతో బుధవారం సాయంత్రం నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయన మట్లాడుతూ జమ్మూకాశ్మీర్ పర్యాటకంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడులకు పాల్పడడం హేయమైన చర్య అన్నారు.ఉగ్రవాదులు జరిపిన దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజెహెచ్ 143 రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగుల రాంగోపాల్,సంఘ నాయకులు శికారి రామకృష్ణ, అంజు గౌడ్, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



## నేడు రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన

**సూర్య, పెద్దపల్లి**



పెద్దపల్లి మున్సిపల్ పరిధిలో రాజీవ్ యువ వికాసం కోసం దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తులను ఈనెల 25, 28 తేదీలలో పరిశీలించనున్నట్లు పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ తెలిపారు. దరఖాస్తుల్లో సూచించిన బ్యాంకుల వారిగా ఆయా బ్యాంక్ శాఖలకు సంబంధించిన అధికారులు దరఖాస్తులను పెద్దపల్లి పురపాలక సంఘం కార్యాలయంలో పరిశీలించనున్నట్లు తెలిపారు.25 శుక్రవారం రోజున ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, ఇండియన్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ బరోడా, తెలంగాణ గ్రామీణ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఐసిఐసిఐ, హెచ్డిఎఫ్సి, యాక్సిస్, కేడీసీసీ, తెలంగాణ కో-ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ లిమిటెడ్ బ్యాంకులకు చెందిన దరఖాస్తులను పరిశీలించనున్నారు.28 సోమవారం రోజు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కు చెందిన దరఖాస్తులను పరిశీలిస్తారు.మున్సిపల్ పరిధిలో 1800కు పైగా దరఖాస్తులు వచ్చినట్లు కమిషనర్ తెలిపారు.దరఖాస్తు పరిశీలనకు వచ్చేవారు ఒరిజినల్ సర్టిఫికెట్స్ ఆధార్,పాన్ కార్డు, బ్యాంక్ పాస్ బుక్, కుల ధ్రువీకరణ పత్రం, రేషన్ కార్డు లేదా ఆదాయ ధ్రువీకరణ పత్రం, మొదలైనవి తీసుకొని సకాలంలో దరఖాస్తుల పరిశీలనకు హాజరుకావాలని సూచించారు.

## గంజాయి విక్రేతలు అరెస్టు

**సూర్య, కోరుట్ల ప్రతినిధి**

జల్సాలకు అలవాటు పడిన యువకుడు తక్కువ ధరకు గంజాయి తీసుకువచ్చి విక్రయిస్తుండగా పోలీసులు అరెస్టు చేశారు, కథలాపూర్ మండలం సిరికొండ గ్రామానికి చెందిన గాజుల లిఖేష్ అనే మైనర్ బాలుడు వాళ్ల అమ్మానాన్న ఇచ్చే డబ్బులు సరిపోకపోవటంతో జల్సాలకు అలవాటు పడి గంజాయిని కొనుగోలు చేసి ఎక్కువ ధరకు విక్రయిస్తున్నాడు,కోరుట్ల,కథలాపూర్ మండలాల్లో గంజాయి విక్రయిస్తున్నాడని తెలుసుకున్న పోలీసులు,అతన్ని పట్టుకొని రిమాండుకు తరలించారు. కోరుట్ల రైల్వేస్టేషన్లో తమ వద్ద ఉన్న గంజాయితో పోలీసులు అదుపులో తీసుకొని వారి వద్ద నుండి 164 గ్రాముల గంజాయి మరియు రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు కోరుట్ల ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు.

## మండలంలో భూ భారతి అవగాహన సదస్సు

**సూర్య, కొడిమ్యాల**

కొడిమ్యాల మండలం లో భూభారతి అవగాహన సదస్సు కు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భూ సమస్యలు




పరిష్కారాల కోసం భూభారతి చట్టం ప్రవేశపెట్టిందని అన్నారు గతంలో ఉన్న సమస్యలకు ఒక పరిష్కారం మార్గం ఏర్పడుతుందన్నారు.చట్టంపై రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఆయా శాఖ అధికారులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరైన మాజీ మంత్రి

**సూర్య, ధర్మారం**

ధర్మారం మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారస్తుడు జైన ఈశ్వర్ గురువారం



నూతన గృహప్రవేశ కార్యక్రమంలో స్థానిక బి ఆర్ ఎస్ నేతలు , కార్యకర్తలతో మాజీ తెలంగాణ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ కలిసి పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో అయన వెంట నంది మేడారం సింగిల్ విండో ఛైర్మెన్ ముత్యాల బలరాం రెడ్డి తో పాటు మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు, మహిళా నేతలు పాల్గొన్నారు.

## విధులలో చేరిన ఐఅండ్ పిఏం జిఎం

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ ఐఅండ్ పిఏం జిఎంగా సుంకరి మధుసూదన్ గురువారం విధులలో చేరారు. కొత్తగూడెం కార్పొరేట్ కార్యాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈయన ఆర్జీ-2 డివిజన్ ఓసీపీ-3 ప్రాజెక్ట్ ఆఫీసర్ గా పనిచేస్తూ పదోన్నతి పొందారు. మర్యాదపూర్వకంగా సిఅండ్ఎండి నేనావత్ బలరాం నాయక్, డైరెక్టర్ లు డి.సత్యనారాయణ రావు(ఈఅండ్ఎం), కొప్పుల వెంకటేశ్వర్లు(పిపి మరియు పా), ఎల్.వి. సూర్యనారాయణ(ఆపరేషన్స్)లను కలిశారు.



# సెస్ సంస్థను ఎన్పీడీసీఎల్ లో విలీనం కానివ్వం

## - సెస్ చైర్మన్ చిక్కల రామారావు

**సూర్య సిరిసిల్ల టౌన్ 02**

మా పాలకవర్గం ఉన్నంత వరకు సెస్ సంస్థను ఎన్పీడీసీఎల్ లో కల్పనీయమని సెస్ చైర్మన్ చిక్కాల రామారావు స్పష్టం చేశారు. సిరిసిల్ల సహకార విద్యుత్ సరఫరా సంస్థ 51వ మహాజన సభ చైర్మన్ రామారావు అధ్యక్షతన ఈరోజు జరిగింది.దేశంలోనే ప్రతిష్టాత్మకంగా నిలిచిన సహకార విద్యుత్ సరఫరా సంస్థ 2023-24 సంవత్సరపు 51వ మహాజన సభ చైర్మన్ చిక్కల రామారావు అధ్యక్షతన గురువారం రోజున పద్మనాయక ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ రామారావు 2024 వార్షిక నివేదికను చదివి వినిపించారు.సెస్ సంస్థకు సంబంధంలేని కొంతమంది కావాలనే సంస్థపై అసత్య ప్రచారాలు చేస్తూ సెస్ ను ఎన్పిడిసిఎల్ లో విలీనం చేయాలని కుట్ర చేస్తున్నారని అన్నారు.మా పాలకవర్గం ఉన్నంతవరకు సెస్ సంస్థను ఎట్టి పరిస్థితుల్లో ఎన్పీడీసీఎల్ లో




విలీనం చేయమని స్పష్టం చేశారు.లాభాల బాటలో పయనిస్తున్న సంస్థని వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సేవలు అందిస్తున్న ఏకైక సంస్థని దీనిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని అన్నారు.ఎన్పీడీసీఎల్ గైడెన్స్ లోనే సెస్ సంస్థ పని చేస్తుందని గుర్తు చేశారు. ఇప్పటికైనా సెస్ వినియోగదారులు ఎవరు కూడా ఇతరుల మాటలు నమ్మి మోసపోకుండా సంస్థలు కాపాడుకోవాలని అన్నారు.ప్రధానంగా సెస్ సంస్థ కు ప్రభుత్వం నుండి కోట్ల రూపాయలు రావాల్సి ఉందని,కొన్నిచోట్ల విద్యుత్ దొంగతనం వల్ల సంస్థ కొంత నష్టాల్లోకి వెళ్తుందని ఇప్పటికే ఉద్యోగులు దొంగ విద్యుత్తులను రెగ్యులర్ చేస్తూ వస్తున్నారని అన్నారు.మా పాలకవర్గం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఉద్యోగుల నియామకం చేపట్టలేదని,సభ్యుల సహకారంతో కొత్త నియామకాలు చేపట్టాల్సి వస్తే అది ఎన్పీడీసీఎల్ ద్వారానే నియామకాలు చేస్తామని తమ ప్రమేయం ఏ మాత్రం ఉండదని సెస్ చైర్మన్ రామారావు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి,డైరెక్టర్లు దిడ్డి రమాదేవి శ్రీనివాస్, దారుణం లక్ష్మీనారాయణ, మల్లుగారి రవీందర్ రెడ్డి,గౌరనేని నారాయణరావు, సందుపట్ల అంజిరెడ్డి,వరుస కృష్ణహరి,మాడుగుల మల్లేశం, పొన్నాల శ్రీనివాసరావు,ఆకుల గంగారం, నామాల ఉమా,రేగులపాటి హరిచంరన్ రావు, ఆకుల దేవరాజ్యం,కొట్టేపల్లి సుధాకర్,సెస్ మేనేజర్ విజయేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ప్రభుత్వ విప్

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన సిర్రం ప్రశాంత్ ఇటీవల మరణించగా గురువారం బాధిత కుటుంబ సభ్యులను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరామర్శించారు. ,అనంతరం కొండాపూర్ లో మాజీ కోనరావుపేట ప్యాక్స్ చైర్మన్ కేతిరెడ్డి లక్ష్మారెడ్డి దినకర్మ లో ఆయన పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఆయన వెంట మార్కెట్ చైర్మన్ కచ్చుకాయల ఎల్లయ్య,కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా,మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, జిల్లా నాయకులు నాలుక సత్యం, బైరగోని నందు గౌడ్, పల్లె రవీందర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గింజ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది...

### - ఏఎంసీ చైర్మన్ రాము నాయక్


**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం వన్ పల్లి గ్రామంలో గ్రామ రైతులతో గ్రామస్తులతో కలిసి ఏఎంసీ చైర్మన్ రాము నాయక్ రైతులతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వరి ధాన్యం కొనుగోలు విషయంలో ధాన్యం కొనుగోలు జాప్యం అవుతుంది వాస్తవమే అయినప్పటికీ ప్రతి గింజలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఆ రైతులకు భరోసా కల్పించారు.

## జేఎన్టీయూ లో ఆవిష్కృత్-2025 పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య, సెంటినరీ కాలనీ**



మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో మే 7,8 తేదీల్లో సాంకేతిక పండుగ జరుగనుంది. టెక్నికల్ ఫెస్ట్ కు సంబంధించిన ఆవిష్కృత్-2025 పోస్టర్ ను గురువారం కళాశాల ప్రిన్సిపాల్ బి.విష్ణువర్ధన్ కళాశాల ఆవరణలో ఆవిష్కరించారు. ఆవిష్కృత్-2025 లో ఆరు బ్రాంచ్లకు చెందిన విద్యార్థులు టెక్నికల్, నాన్ టెక్నికల్, కల్చర్ కార్యక్రమాలు నిర్వహించ నున్నారు. ప్రతి బ్రాంచ్ ఒక ప్రత్యేకమైన ప్రాజెక్టును తయారు చేస్తుంది. మే 7న సాయంత్రం మూడవ సంవత్సర విద్యార్థులు ఫ్లాష్మాబ్ నిర్వహించన ున్నారు. 8న కళాశాల వార్షికోత్సవం జరుగనుంది. కార్యక్రమాలను దిగ్విజయం చేయడానికి విద్యార్థులు ప్రాజెకట్లను తయారు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి సుమన్, పిడి పింగలి కృష్ణారెడ్డి, కోఆర్డినేటర్స్ బి.శివ, కె.అఖిల్, సిహెచ్. వివేక్ మిట్టల్, బిఆర్.కుశ్వంత్, జె. హేమ సుందర్, పి.దేవి చరణ్, మహిళా కోఆర్డినేటర్స్ ఎం.నిఖిత, ఎస్.అనుపమ, పి.అలేఖ్య, పి.శిరీష, సిహెచ్. హరిక, జి.సహస్ర తేజ, విద్యార్థులు పాల్గొన్నారు. మైనింగ్ కు సంబంధించిన పోస్టర్ ను సైతం ప్రిన్సిపాల్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మైనింగ్ అధ్యాపకులు గజేందర్, మధు, రాకేష్, ప్రశాంత్, శివకుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## మా అధ్యాపకుల సమస్యలు వెంటనే పరిష్కరించండి

### - జే.ఎన్.టీ.యూ 6వ రోజు సమ్మెకు విద్యార్థుల సంఘీభావం

**సూర్య, సెంటినరీ కాలనీ**

సెంటినరీ కాలనీలోని మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో కాంట్రాక్టు అధ్యాపకుల సమ్మెకు గురువారం విద్యార్థులు సంఘీభావం ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రం లోని 12 విశ్వ విద్యాలయాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకుల్ని రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన కాంట్రాక్టు అధ్యాపకులు స్టేట్ కో ఆర్డినేషన్ కమిటీ పిలుపు మేరకు నిరవధిక సమ్మెను 6వ రోజు కొనసాగించారు. నిరవధిక సమ్మెకు మద్దతుగా ఆరో రోజు నిరవధిక సమ్మెకు మద్దతుగా విద్యార్థులు తరలివచ్చారు. 10 నుంచి 30 ఏళ్ల అనుభవం గల కాంట్రాక్టు అధ్యాపకులను ముందుగా క్రమబద్ధీకరించిన తర్వాతనే మిగిలిన పోస్టులను నిరుద్యోగుల కోసం కేటాయించాలని కోరారు. తద్వారా విశ్వ విద్యాలయాలను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. మా ఉపాధ్యాయులకు న్యాయం చేయండని ప్లే కార్డ్స్ తో కాంట్రాక్టు అధ్యాపకులకు విద్యార్థులు మద్దతు ప్రకటించారు. వేసవి తీవ్రత ఎక్కువగా ఉన్న కాంట్రాక్టు అధ్యాపకులు పట్టువదలని విక్రమార్కులాగా ఎండ వేడిమి లెక్కచేయకుండా టెంట్ కింద కూర్చుని నిరసన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు నిరసనలో భాగంగా మానవహారంగా ఏర్పడి తమ డిమాండ్లను నెరవేర్చాలని నినాదాలు చేశారు.




## పి.హెచ్.సి ద్వారా రోగులకు మెరుగైన వైద్యం అందించాలి.

**సూర్య ఓదెల**

గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఓదెల మండల పర్యటనలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ల్యాబ్,జనరల్ వార్డు, వ్యాక్సిన్ విభాగాలను కలెక్టర్ పరిశీలించారు. ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ వైద్య అధికారులకు సూచించారు. ఆస్పత్రిలో అవుట్ పేషెంట్ రోగుల సంఖ్య వివరాలు, ప్రతి రోజు ఎన్ని పరీక్షలు నిర్వహిస్తున్నారు, డయాగ్నొస్టిక్ హబ్ వాహనం ఎప్పుడు వస్తుంది, రోగులకు ఫలితాలను ఎంత సమయంలో అందజేస్తున్నారు ఇటువంటి వివరాలను కలెక్టర్ ఆరా తీశారు.

**- ధాన్యం కొనుగోలు కేంద్రాల తనిఖీ**

ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం తేమ శాతం వివరాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ రికార్డు చేయాలని, తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసి 24 గంటల్లోగా రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ సెంటర్ నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేశారు. కలెక్టర్ వెంట డాక్టర్ షహనావాజ్ ఖాన్, ఆసుపత్రి సిబ్బంది ఉన్నారు.

## స్టోర్స్ మెటీరియల్ ఇన్వెంటరీ ని ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలి

### - కార్పొరేట్ స్టోర్స్ జిఎం పాలపర్తి ఏలీషా




**సూర్య, సెంటినరీ కాలనీ**

స్టోర్స్ మెటీరియల్ ఇన్వెంటరీ ని ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని కార్పొరేట్ స్టోర్స్ జిఎం పాలపర్తి ఏలీషా అన్నారు. సింగరేణి సంస్థ కార్పొరేట్ స్టోర్స్ విభాగం జనరల్ మేనేజర్ పి.ఎలీషా గురువారం రామగుండం-3 ఏరియాలోని ఓసిపి -1, ఓసిపి-2 ఉపరితల గనుల ను సందర్శించారు. రామగుండం-3 ఏరియాలో పర్యటించిన సందర్భంగా రామగుండం-3 ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ సి.హెచ్.వెంకటరమణ, ఇతర అధికారులు వారిని శాలువాతో సత్కరించి, మొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం వారు సంబంధిత అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో స్టోర్ లలో యంత్రాల విడిభాగాల ప్రక్రియ విధానం, మెటీరియల్ అప్ కీపింగ్ సంబంధించిన విషయాలపై చర్చించారు. అనంతరం పిట్ స్టోర్స్ ను తనిఖీ చేశారు. వారు మాట్లాడుతూ స్టోర్స్ మెటీరియల్ ఇన్వెంటరీ తగ్గించాలని అందుకు తగిన చర్యలు చేపట్టాలని పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖరబాబు, ప్రాజెక్ట్ ఆఫీసర్ జంగేటి రాజశేఖర్, సిహెచ్ పి డిజిఎం కాశీ విశ్వేశ్వర రావు, ప్రాజెక్ట్ ఇంజనీర్లు ఉదయ భాస్కర్, ఏంవిఎన్ఏ చంద్ర శేఖర్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సన్‌షైన్ స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు.

### - అలరించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామంలోని సన్‌షైన్ స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్కూల్ కరస్పాండెంట్ నసీర్, అతిథులుగా బుర్రా నారాయణ లు హాజరయ్యారు. విద్యార్థుల పలు సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అబ్బురపరచాయి. ఈ సందర్భంగా కరస్పాండెంట్ నసీర్ మాట్లాడుతూ విద్యార్థుల అభివృద్ధి కోసం ఎన్నో వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తున్నామని, అందులో భాగంగా రీఓపెన్ డే వేడుకలు, స్వాతంత్ర ,గణతంత్ర దినోత్సవం, ఫుడ్ ఫెస్టివల్, విహారయాత్ర , కృష్ణాష్టమి, బతుకమ్మ వేడుకలు, సంక్రాంతి సంబరాలు , క్రిస్మస్ డే, మ్యాథ్స్ డే తదితర అనేకమైన అభ్యాస కార్యకలాపాలు చేపడుతున్నామన్నారు. మూడవ తరగతి చదువుతున్న దీక్షిత్ విద్యార్థి ఢిల్లీలో జరిగిన జాతీయ స్థాయి యోగ పోటీలలో బంగారు పథకం సాధించారని,రాబోయే విద్యా సంవత్సరం కూడా పిల్లల కోసం అనేకమైన కార్యక్రమాలు మరియు డిజిటల్ క్లాస్, డాన్స్ క్లాస్ కూడా నిర్వహించబోతున్నామని తెలిపారు,నా సేవలను పిల్లల విద్య కోసం అంకితం చేశానని,తల్లిదండ్రులు మరియు పిల్లల కోసం భవిష్యత్తు కోసం ఎప్పటికీ అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. అలాగే, నేటి సమాజంలో నైతిక విలువలు, చక్కటి ఆచారాలను బోధించడం తల్లిదండ్రుల బాధ్యతని,పిల్లల విజయానికి తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని, వారు ఎప్పుడూ తమ పిల్లలకు తోడుగా ఉండాలని సూచించారు. వేసవి సెలవుల సమయంలో పిల్లలు అప్రమత్తంగా ఉండేలా చూడాలని, అనవసరంగా బయటకు పంపకూడదని కోరారు.అతిథిగా పాల్గొన్న బుర్రా నారాయణ మాట్లాడుతూ, విద్యారంగంలో నసీర్ సేవలు ఎంతో మానవీయంగా, హృదయపూర్వకంగా ఉన్నాయని ప్రశంసించారు. తన మనవరాళ్లు నసీర్ ప్రోత్సాహంతో 10 %ఉత్తీర్ణ% సాధించారని, ఆయన పడే కృషిని అభినందించారు. తల్లిదండ్రులు పెట్టిన నమ్మకానికి నిజాయితీగా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అరెల్లి సుజాతా రమేష్,హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, పంపటి శ్రీకాంత్ , నవీన్, నిహారిక, మమత, అంజుమ్, చిత్ర, సుప్రియ, శ్రీలక్షిత, మౌనిక ,జెస్సీ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# 27 న రజతోత్సవ సభకు ఊరువాడ ఉప్పెనలా కదలిరావాలి.

**- మానకొండూరు మాజీ ఎమ్మెల్యే డా. రసమయి బాలకిషన్. - రజతోత్సవం దేశ చరిత్రలోనే పెద్ద బహిరంగ సభ.**

**సూర్య, ఇల్లంతకుంట**

ఈ నెల 27 వరంగల్ లో బి ఆర్ ఎస్ పార్టీ రజతోత్సవ సభ కు ఊరువాడ ఉప్పెనలా కదిలిరావాలని,ఈ సభ దేశ చరిత్రలోనే నిలిచిపోయే పెద్ద బహిరంగ సభ అవుతుందని, గులాబీ జెండానే తెలంగాణ కు శ్రీ రామరక్ష అని మానకొండూరు మాజీ ఎమ్మెల్యే డా. రసమయి బాలకిషన్ పిలుపునిస్తూ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి లతో కలిసి బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులను కలిసి ఈనెల 27 ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభ పై దిశానిర్దేశం చేసి, గులాబీ కండువాలు, పార్టీ పోస్టర్లు,జెండాలను అందజేశారు.మండలంలోని 33 గ్రామాల నుంచి ఆర్టీసీ బస్సుల ద్వారా ఒక్కో గ్రామం నుంచి 50 మందిని సభకు తరలిస్తున్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం



అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని, మాయదారి కాంగ్రెస్ ఎప్పుడు దిగిపోతుందని ప్రజలు కోరుకుంటున్నారని, కాంగ్రెస్ పాలనలో అన్నీ వర్గాల ప్రజలు మోసపోతున్నారన్నారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో తెలంగాణ ప్రజలంతా ఆత్మగౌరవంతో బ్రతికారని కేసీఆర్ గారు పదేళ్ళలో రైతులకు రైతుబంధు, రైతులు మరణిస్తే 5లక్షల రైతుభీమా, ఆసరా పెన్షన్లు, వ్యవసాయానికి 24 గంటల విద్యుత్, కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా సాగునీళ్లు, ఆడబిడ్డల పెళ్లికి కళ్యాణలక్ష్మి,షాదీముబారక్ చెక్కులు ఇచ్చి కేసీఆర్ ప్రజలకు అండగా నిలిచారన్నారు. రాదనుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని 14 ఏళ్ళు పోరాటం చేసి సాధించి కేసీఆర్ పదేళ్ళలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపారన్నారు. మళ్లీ ప్రజలు కేసీఆర్ పాలన కోరుతున్నారని ఎన్నికలు ఎప్పుడొచ్చిన బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభ దేశాచరిత్రలోనే పెద్ద సభ అని, బీఆర్ఎస్ నాయకులు,అభిమానులు, ఊరూవాడా ఉప్పెనల కదిలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చెరుకుపెల్లి రాజిరెడ్డి, బొల్లవేని రమేష్, ఉడుతల వెంకన్న, గుండ ముత్తయ్య,కముటము రాములు, ఏనుగుల బుచ్చయ్య,బిల్లవేని పర్శరాం,ఆరే కొమురయ్య, ఎర్రవెల్లి మల్లయ్య,సావనపెల్లి అనీల్, గొట్టేపర్తి పర్శరాం,ర్యాగటి రమేష్,పండుగ భాస్కర్, కుడుముల నాగరాజు, బర్ల తిరుపతి,శ్రీనివాస్ రెడ్డి,చొప్పరి శ్రీధర్, దోంతుల శంకర్,కొమ్ము కనకయ్య,తిరుపతి, రాజశేఖర్,తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టరేట్ వద్ద రైతుల రాస్తారోకో

**సూర్య సిరిసిల్ల టౌన్**

వీర్నపల్లి మండలం వన్ పల్లి గ్రామ రైతులు తాము పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. అధికారుల నుండి ఎలాంటి స్పందన రాకపోవడంతో కరీంనగర్ సిరిసిల్ల ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నా-రాస్తారోకో నిర్వహించారు.రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ముందు వీర్నపల్లి మండలం వనపల్లి గ్రామానికి చెందిన రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వేములవాడ సిరిసిల్ల ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నా రాస్తారోకో చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ,తాము పండించిన పంటను ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.గ్రామంలో తాము పండించిన ధాన్యంను కొనుగోలు చేసేలా ఎలాంటి చర్యలు చేపట్టలేదని అన్నారు.తమ గ్రామ సరిహద్దులో ఉన్న నిజామాబాద్ జిల్లా ప్రాంతంలో ధాన్యం కొనుగోలు ప్రారంభమై రైతులకు డబ్బులు జమ అవుతున్నాయని, రాజన్న సిరిసిల్ల జిల్లాలో కొనుగొల్ల ప్రక్రియ ఎందుకు ఆలస్యం అవుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే ధాన్యం కొనుగోలు చేసేలా చర్యలు చేపట్టాలని కోరారు.లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడతామని హెచ్చరించారు.రైతుల చేస్తున్న ధర్నా వద్దకు బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి చేరుకొని సంఘీభావాన్ని వ్యక్తం చేశారు.

## ఉగ్రదాడికి నిరసనగా ఏబీవీపీ ఆధ్వర్యంలో నిరసన

**సూర్య,ముస్తాబాద్**




జమ్ము కాశ్మీర్లో జరిగిన ఉగ్రదాడి నిరసిస్తూ స్థానిక కొత్త బస్టాండ్ సమీపంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ముస్తాబాద్ శాఖ ఆధ్వర్యంలో నివాళులర్పిస్తూ నిరసన వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొలగం పని కిషోర్ మాట్లాడుతూ.. పర్యటకులే లక్ష్యంగా జమ్ము కాశ్మీర్లో టెర్రరిస్టులు ఆర్మీ యూనిఫాంలో వచ్చి మతం అడుగుతూ కాల్పులు జరిపి అతి కిరాతకంగా చంపేశారు అన్నారు.ప్రశాంతంగా మారిన కాశ్మీర్లో ఉగ్రవాదులు చొరబడి 27 మందికి పైగా హిందువుల ప్రాణాలు తీశారు మృతుల్లో హనీమూన్ కి వచ్చిన దంపతులు ఉన్నారని ఈ ఘటనపై కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని ఉగ్రవాదులను వదిలిపెట్టకుండా ఉగ్రవాదాన్ని హతమార్చాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ఎల్లప్పుడూ సెక్యులర్ అని చెప్పుకోబడి మేధావులు, రాజకీయ నాయకులు, ఈ సంఘటనపై ఎందుకు నోరు తెరవట్లేదని ప్రశ్నించారు. ఇకనైనా హిందు వులు మేలుకోవాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొలగం పని కిషోర్ . ముస్తాబాద్ మండల కన్వీనర్ బండారి రాజేష్,వంశీ ఒవంత్,అభిషేక్,నవీన్, అవినాష్,చరణ్,తదితరులు పాల్గొన్నారు.

## అధికార పార్టీ నాయకుల వేధింపుల వల్లే వెళ్ళిపోయా

**- పంచాయతీ కార్యదర్శి ప్రియాంక**

**సూర్య సిరిసిల్ల టౌన్**



తంగళ్ళపల్లి మండలం బద్దెనపల్లి కార్యదర్శి మంచు ప్రియాంక మిస్సింగ్ మిస్టరీ వీడిం ది. అధికార పార్టీ నాయకుల వేధింపుల వల్ల తాను పనిచే యునంటూ విధులను బహిష్కరించి వెళ్లిపోయిన మంచు ప్రియాంక నేడు సిరిసిల్ల పోలీస్ స్టేషన్ లో ప్రత్యక్షమైంది.తంగళ్ళపల్లి మండలం బద్దెనపల్లి కార్యదర్శిగా 20 నెలలుగా పనిచేస్తున్న మంచు ప్రియాంక గత కొంత కాలంగా అధికారులతో పాటు అధికార పార్టీ నాయకుల మాటల వేధింపులు తాళలేక మూడు రోజుల క్రితం తాను ఈ ఉద్యోగం చేయలేనని ఎంపీడీవోకు వాట్సాప్ ద్వారా సమాచారం అందించి కనిపించకుండా పోయింది.తండ్రి రాజేశం తన బిడ్డ కనిపించలేదంటూ డిఎస్పికి ఫిర్యాదు చేయగా విచారణ చేపట్టిన పోలీస్ వారు ఎట్టకేలకు ప్రియాంకను సిరిసిల్ల పోలీస్ స్టేషన్ కు తీసుకొచ్చారు.ఆమెను వారి తల్లిదండ్రులకు అప్పగించారు.అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ గత కొంతకాలంగా బద్దినపల్లి సెక్రటరీగా పనిచేస్తున్న తనకు అదే గ్రామానికి చెందిన అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు తనపై అనేక ఒత్తిళ్లు తీసుకువచ్చారని ఆరోపించారు. గతంలో జరిగిన పనులకు కూడా బిల్లులు ఇవ్వాలని ఒత్తిడి తెచ్చారని తాను ఇవ్వనని చెప్పేసరికి తనకు బెదిరింపులు పాల్పడ్డారని ఆరోపించారు.ఇంకుడు గుంతలు నిర్మించకుండా నిర్మించామని బిల్లులు ఇవ్వాలని ఒత్తిడి తెచ్చారని తనొక అధికారిని అని చూడకుండా ఏకవచనంతో మాట్లాడుతూ తనను మానసికంగా వేధించారని ఆరోపించారు.ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలు అనర్హులను చేర్చాలనే ఒత్తిడి మేరకు తాను విధులను నిర్వర్తించలేనని పై అధికారులకు సమాచారం ఇచ్చి వెళ్లిపోయినట్లు ప్రియాంక తెలిపారు.

# ఎంఆర్సీ భవన నిర్మాణానికి అదనపు నిధుల మంజూరుపై హర్షం

**సూర్య రుద్రంగి**



రుద్రంగి మండల కేంద్రంలో నిర్మిస్తున్న ఎంఆర్సీ భవన నిర్మాణానికి గురువారం అదనపు నిధుల మంజూరు కావడంతో మాజీ జడ్పీటీసీ గట్ల మీనయ్య హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ రుద్రంగిమండల కేంద్రంలో ఎంఆర్సీ భవన నిర్మాణానికి గతంలో 40లక్షల నిధులు మంజూరు కాగా అట్టి నిధులు సరిపోకపోవడంతో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లగానే వెంటనే స్పందించి అదనంగా 7లక్షల 90వేల రూపాయల నిధులు మంజూరు చేశారన్నారు. రుద్రంగి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్కు మండల ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

## పహల్గాం ముష్కరులను కఠినంగా శిక్షించాలి

**- బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన**

**సూర్య, వేములవాడ**



జమ్మూ కాశ్మీర్లోని పహల్గామ్ ప్రాంతంలో భారత పౌరులపై ముష్కరులు అమానుషంగా దాడి చేసి అనేకమందిని కాల్చి చంపడాన్ని నిరసిస్తూ, వారి దుశ్చర్యలను ఖండిస్తూ గురువారం వేములవాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండు నిమిషములు మౌనం పాటించి, కోర్టు ప్రధాన ద్వారం ముందు నిరసన తెలిపి కోర్టు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కటకం జనార్దన్, ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి లు మాట్లాడుతూ ముష్కరుల దాడిని ఖండిస్తూ, బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చనిపోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, దుండగులను కేంద్ర ప్రభుత్వం గుర్తించి వెంటనే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, నేరెళ్ల తిరుమల్ గౌడ్, రేగుల దేవేందర్, కేశన్న గారి గోపికృష్ణ, కిషోర్ రావు, పొత్తూరు అనిల్ కుమార్, పురుషోత్తం, పిట్టల మనోహర్, పెంటరాజు, గోగికారి శ్రీనివాస్, నక్క దివాకర్, నాగుల సంపత్ కుమార్, గొంటి శంకర్, మాదాసు దేవయ్య, పిల్లి మధు, పంపరి శంకరయ్య, రేగుల రాజకుమార్, గుజ్జె మనోహర్, బొజ్జ మహేందర్, కనికరపు శ్రీనివాస్, బీమా మహేష్ బాబు, గుడిపల్లి మహేష్, కనపర్తి రాజశేఖర్, ఉల్లెందుల అశోక్, నాగేంద్రబాబు, హరి, శంకర్, మహిళ న్యాయవాదులు జక్కుల పద్మ, పావని, మమత, నాయిమా నాసారి పాల్గొన్నారు.

## కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే తరలించాలి

**- ధాన్యం కొనుగోలు కేంద్రాల తనిఖీ - కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం ముస్తాఫా నగర్, దేశాయిపేట గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తనిఖీ చేశారు. ప్రతీ కొనుగోలు కేంద్రానికి ధాన్యం తరలింపు నిమిత్తం రెండు వాహనాలు కేటాయించామని తెలిపారు. జిల్లాలో ధాన్యం తరలించడానికి వాహనాల కొరత లేదని, రైతులు ఆందోళన చెందవద్దని స్పష్టం చేశారు.రైతులు ఆరబెట్టిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తూకం వేయాలని నిర్వాహకులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతుల సౌకర్యార్థం కనీస వసతులు కల్పించాలని ఆదేశించారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఉదయం, సాయంత్రం వేళల్లో హమాలీలు పని చేయాలని పేర్కొన్నారు.

## విద్యార్థుల్లో పర్యావరణ స్పృహ పెంపొందించాలి

**- ఆర్జేడి సత్యనారాయణ రెడ్డి**

**సూర్య వేములవాడ**



సామాజిక బాధ్యతగా పాఠశాల స్థాయి నుండే పర్యావరణ పరిరక్షణ పట్లప్రతి విద్యార్థిలో సామాజిక స్పృహ రగిలించాలని పాఠశాల విద్యాశాఖ సంయుక్త సంచాలకులు సత్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం రుద్రవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థుల తల్లిదండ్రులు- ఉపాధ్యాయుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆకస్మికంగా విచ్చేసిన ఆర్జేడి సమావేశ నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన జాతీయ విద్యా విధానంలో భాగంగా ' ఎకో క్లబ్స్ ఫర్ మిషన్ లైఫ్' కార్యక్రమాల్లో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు ఉత్సాహంగా భాగస్వాములు కావడం సంతోషాదాయకమన్నారు. పచ్చదనం పెంపొందిస్తూ పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా ప్రతి మొక్కకు జియో ట్యాగ్ తో క్యూ ఆర్ కోడ్ ను జనరేట్ చేయడం అభినందనీయమన్నారు. విద్యార్థులు మంచి పౌష్టికాహారంతో ఆరోగ్యకర జీవనశైలిని అలవర్చుకుంటూ, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని తెలిపారు. వేసవిలో విద్యార్థులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. 6 నుండి 9వరకు ప్రతి తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురేసి విద్యార్థులకు స్వర్ణ రజత కాంస్య పతకాలను ప్రధానం చేశారు. అంతేగాక సిరిసిల్ల భారతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ పాఠశాలలో నిర్వహించిన జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనల్లో పాల్గొన్న 40 మంది విద్యార్థులతో పాటు ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఇరువురికి జ్ఞాపికలను ఆయన అందజేశారు. . ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి స్వదేశ్ కుమార్, మండల విద్యాశాఖ అధికారి బానాజీ, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ లావణ్య, భారతి ఫౌండేషన్ బాధ్యురాలు దీక్ష, ఉపాధ్యాయులు వై మాధవి కే తిరుపతి ఏ ఝాన్సీ రాణి సి శ్రీనివాస్ ఎస్ శశి లక్ష్మి, కే పద్మ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.